జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 16 సంచిక 153 విశాఖపట్నం సోమవారం 29 జనవరి 2024 8 పేజీలు వెల : 5.00







## సుప్రీంకోర్టు వజ్రోత్సవాలను ప్రారంభించిన మోడీ



న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు వజ్రోత్సవాలను ప్రధాని మోడీ ఆదివారం ప్రారంభించారు. 75వ వసంతంలోకి అడుగు పెట్టింది. 1950 జనవరి 28న ప్రారంభమైన దేశ సర్వోన్నత న్యాయస్థానం 75వ వసంతంలోకి అడుగు పెట్టింది. ఈ సందర్భంగా ప్రధాని మోడీ వజ్రోత్స వేడుకలను ప్రారంభిస్తూ.. సుప్రీంకోర్టు కొత్త వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. దీంతో దేశ పౌరులకు ఉచితంగా డిజిటల్ ఫార్మాట్‌లో సుప్రీం కోర్టు నివేదికలు, తీర్పులు అందు బాటులోకి రానున్నాయి. డిజిటల్ సుప్రీం కోర్టు నివేదికలు (డీజీ ఎస్‌సీఆర్), డిజిటల్ కోర్టులు 2.0, అనంతరం 1950 నుంచి ఉన్న సుప్రీం కోర్టు నివేదికలు, 519 వాల్యూమ్స్ నివేదికలు, 36, 308 కేసుల తీర్పులు డిజిటల్ ఫార్మాట్‌లో అందు బాటులో ఉండనున్నాయి. ఏడు దశాబ్దాల్లో సుప్రీంకోర్టు ఎన్నో చారిత్రాత్మక తీర్పులనిచ్చిందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. కోర్టుల డిజిటలైజేషన్ గొప్ప ముందడుగు అని, దేశ పౌరుల హక్కులను కాపాడటంలో సుప్రీంకోర్టుది కీలక పాత్ర అని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు సామాజిక న్యాయానికి సుప్రీంకోర్టు నిరంతరం కృషి చేసిందని అన్నారు.

## సీఎం పదవికి నితీశ్ రాజీనామా

- గవర్నర్‌కు లేఖ అందజేత, ఆమోదం
- తన పార్టీ ఎమ్మెల్యేలతో భేటీ తర్వాత నిర్ణయం
- తన నివాసంలో ఎన్డీయే ఎమ్మెల్యేలతో జేడీయూ చీఫ్ భేటీ
- తామే ప్రభుత్వం ఏర్పాటు చేస్తామన్న తేజస్వీ యాదవ్
- ఇవ్వాలో, రేపో కొత్త సీఎం ఏర్పాటుకు చర్యలు



బీహార్ సీఎం పదవికి జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ) చీఫ్ నితీశ్ కుమార్ రాజీనామా చేశారు. ఆదివారం ఉదయం పాట్నాలోని తన అధికారిక నివాసంలో జేడీయూ ఎమ్మెల్యేలతో భేటీ అయిన నితీశ్.. వారితో చర్చించి రాజీనామా నిర్ణయం తీసుకున్నారు. అనంతరం నేరుగా రాజ్ భవన్ కు వెళ్లి గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ ను కలుసుకున్నారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపి, రిజైన్ లెటర్ అందజేశారు. తిరిగి ఇంటికి చేరుకున్న నితీశ్.. కాసేపట్లో ఎన్డీయే కూటమి ఎమ్మెల్యేలతో భేటీ అయ్యారు. కాగా, జేడీయూలో ప్రస్తుతం 28 మంది ఎమ్మెల్యేలున్నారు. ఎన్డీయే కూటమి ఎమ్మెల్యేలతో కలిసి నితీశ్ నేడో, రేపో మరోమారు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తారని సమాచారం. వచ్చే లోక్ సభ ఎన్నికలకు సంబంధించి బీజేపీతో సీట్ల పంపకాలకు నితీశ్ ఒప్పందం కుదుర్చుకున్నారని సమాచారం అందుతోంది.

**బీహార్ లో ఏ పార్టీ బలం ఎంత?**

243 అసెంబ్లీ స్థానాలున్న బీహార్‌లో లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడీ అతిపెద్ద పార్టీగా మారింది. ఆర్జేడీ నుంచి 79 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరో వైపు 78మంది ఎమ్మెల్యేలతో బీజేపీ రెండో అతి పెద్ద పార్టీగా ఉంది. జేడీయూకు కేవలం 45 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు 122 సీట్లు కావాలి. ఈ లెక్కన ఆర్జేడీకి ఇంకా 43 మంది సభ్యులు అవసరం. జేడీయూబీజేపీ కలిస్తే వారి కూటమికి 123 మంది ఎమ్మెల్యేల బలం లభిస్తుంది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ సరిపోతోంది. దీంతో బీజేపీజేడీయూ ప్రభుత్వ ఏర్పాటుకు ఢోకా ఉండదు. ఇప్పటికే బీజేపీ ఎమ్మెల్యేలు నితీశ్‌కు మద్దతు తెలుపుతూ లేఖలు ఇచ్చినట్లు మీడియాలో కథనాలు వచ్చాయి. ఒక వేళ బీజేపీజేడీయూ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే బీజేపీ సభ్యులు.. ఆర్జేడీ మంత్రుల స్థానంలో ప్రమాణం చేసే అవకాశం ఉంది.

**ప్రభుత్వ ఏర్పాటుకు తేజస్వీ రెడీ..**

మరోవైపు ఆర్జేడీ నేతృత్వంలోని మహాకూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే.. ఇంకా 8 మంది ఎమ్మెల్యేలు అవసరం. డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ ఇప్పటికే తాము కూడా ప్రభుత్వ ఏర్పాటుకు ప్రయత్నిస్తామని సంకేతలిచ్చారు. కాంగ్రెస్, వామపక్షాలతో కలిసి ఆ కూటమికి 112 మంది సభ్యుల బలం ఉందని ప్రకటించారు. సాయంత్రంలోగా బీహార్‌లో పరిస్థితి ఏంటన్నది తెలిసిపోతుందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.





## బాపట్లలో ఘనంగా నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం...

### డాక్టర్ కటికల శివ భాగ్యారావుకు సంపూర్ణ మద్దతు తెలిపిన పలు ప్రజా సంఘాలు, కుల సంఘాలు...

బాపట్ల (ప్రజాపాలన ప్రతినిధి): "పుస్తకం లేక చదువు ఆగకూడదు – సహకరిద్దాం " అనే నినాదంతో లక్షల మంది విద్యార్థినీ విద్యార్థుల ఉన్నత చదువుల కోసం బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన స్నేహ క్లబ్ అనే సంస్థ ను 24 సంవత్సరాల క్రితం స్థాపించి తదనంతర కాలంలో శాఖోపశాఖలుగా విస్తరింపచేసి ఎందరో అభాగ్యులకు ,అనాధలకు, అట్టడుగు వర్గాల, వెనుకబడిన వర్గాల,దళిత గిరిజన మైనారిటీ వర్గాల వారికి ఎన్నో రకాల సహాయ సహకారాలు అందిస్తూ సమాజంలో తనదైన ముద్రను వేసుకున్నారు .అలాంటి సేవా కార్యక్రమాలు చేయాలనే తపన కలిగిన సంస్థకు వ్యవస్థాపక చైర్మన్గా డా కటికల శివ భాగ్యరావు తదనంతర కాలంలో ఆల్ తెలుగు ప్రజా పార్టీ (ఏటిపిపి) స్థాపించి రాబోవు ఎన్నికల్లో ఆ పార్టీ తరపున ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి గ్రామ, వార్డు, మండల, జిల్లా పరిషత్ అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను పోటీలో నిలువ నిర్ణయించినారు. సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం బాపట్ల ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. అదే విధంగా ఈ ఆత్మీయ సమావేశం ముఖ్య అతిథి డాక్టర్ కటికల శివ భాగ్య రావు ను బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి ఆల్ తెలుగు ప్రజా పార్టీ తరపున పోటీ చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆత్మీయులు , ప్రముఖులు పార్టీ బాపట్ల పార్లమెంటు పరిశీలకులు మరియు రాష్ట్ర నాయకులు అందరూ ముక్తకంఠంతో కటికల శివ భాగ్యారావు అభ్యర్థిత్వాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల పరిశీలకులు కాగిత వరప్రసాదరావు అధ్యక్షత వహించారు . ఈ సభకు విచ్చేసిన ఆల్ తెలుగు ప్రజా పార్టీ రాష్ట్ర కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు విజయ రాజారావు, యువజన అద్యక్షుడు మద్దాల డేవిడ్, ప్రముఖ అంబేద్కరిస్ట్ డాక్టర్ జి శారువాకులు,మోపర్తి జాన్ , స్నేహ క్లబ్ ట్రెజరర్ కటికల మోషే, ముప్పిరి రాజశేఖర్, ప్రముఖ దళిత నాయకురాలు లక్ష్మీ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఈ ఆల్ తెలుగు ప్రజా పార్టీ మైనారిటీ నాయకులు, ఇతర బీసీ కుల సంఘాల నాయకులు విచ్చేశారు .ఆల్ తెలుగు ప్రజా పార్టీ తరపున బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేయబోవు పార్టీ నేషనల్ ప్రెసిడెంట్, స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కటికల శివ భాగ్య రావు , గత 25 సంవత్సరాల గా చేసిన సేవాకార్యక్రమాలు సహాయ సహకారాలు గూర్చి విచ్చేసిన ప్రముఖులు అందరూ కొనియాడారు.

## రాజకీయాల నుండి తప్పుకుంటున్నా: గల్లా జయదేవ్



గుంటూరు : ఉదయవాణి ప్రతినిధి :సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయడంలేదని టిడిపి గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ ప్రకటించారు. తన పని పూర్తిగా నిర్వర్తించలేక పోతున్నాననే భావనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాజకీయాల్లో ఉంటే వివాదాలు వస్తున్నాయని వెల్లడించారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలతో ఎదురవుతున్న ఇబ్బందులపై మౌనంగా ఉండలేనని, అందుకే రాజకీయాల నుంచి వైదొలగాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## రాజ్యాంగ రచయితలకు రాముడే స్ఫూర్తి

- పరిపాలనలోనూ రామరాజ్యమే చక్కటి ఉదాహరణ
- రాజ్యాంగంలో సీతారామ లక్ష్మణుల చిత్రాలు
- పౌరుల ప్రాథమిక హక్కులను వివరించారు
- గణతంత్ర వేడుకల్లో నారీశక్తి చాటుకున్నాం
- 13 మంది మహిళా అథ్లెట్లకు అర్జున అవార్డుతో సత్కారం
- మన్‌కీ బాత్‌లో ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి



భారత రాజ్యాంగాన్ని రచించిన వారికి రాముడి పాలనే స్ఫూర్తి అని ప్రధాని మోదీ అన్నారు. పరిపాలన ఎలా ఉండాలనేది, ప్రజా సంక్షేమంపై పాలకులు ఎలా శ్రద్ధ పెట్టాలనే విషయాలకు రామ రాజ్యమే చక్కటి ఉదాహరణ అన్నారు. ఆదివారం 'మన్ కీ బాత్' లో ఆయన ప్రసంగిస్తూ.. రాజ్యాంగంలోని పార్ట్ 3 ప్రారంభంలో సీతారామ లక్ష్మణుల చిత్రాలకు రాజ్యాంగ నిర్మాతలు స్థలం కేటాయించారని గుర్తుచేశారు. తీవ్ర మేధోమథనం తర్వాతే భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని, మూడో భాగంలో పౌరుల ప్రాథమిక హక్కులను వివరించారని తెలిపారు.

**బాలరాముడి ప్రతిష్ఠాపన పండుగలా జరిగింది..**

అయోధ్యలో ఇటీవల జరిగిన బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని యావత్ దేశం ఓ పండుగలా జరుపుకుందని అన్నారు. దేశ విదేశాల్లోనూ రామ నామం మార్మోగిందని, వసుధైక కుటుంబం అనే భావనను ప్రజలు చాటారని వెల్లడించారు. బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ప్రజలందరి మాటల్లో, మదిలో రాముడే ఉన్నాడని మోదీ చెప్పారు. దేశమంతా రామ జ్యోతి వెలిగించి దీపావళి జరుపుకుందన్నారు.

**మహిళల శక్తి చాటేలా గణతంత్ర వేడుకలు..**

అమృత్ కాల్ లో జరుపుకున్న గణతంత్ర వేడుకల్లో మహిళలు తమ శక్తిని చాటారని మెచ్చుకున్నారు. పరేడ్ లో పాల్గొన్న 20 కంటింజెంట్స్‌లో 11 కంటింజెంట్లు మహిళలేనని, ఎక్కువ భాగం మహిళలే నాయకత్వం వహించారని గుర్తుచేశారు. కళాకారులలోనూ పెద్ద సంఖ్యలో మహిళలు ఉన్నారని చెప్పారు. మన సంప్రదాయ సంగీత వాయిద్యాలు శంఖం, నాదస్వరం వంటి వాటిని కూడా మహిళలే వాయించారని తెలిపారు.

**13 మంది మహిళా అథ్లెట్లకు అర్జున అవార్డులు..**

మన దేశ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అద్భుతాలు సృష్టిస్తున్నారని చెప్పారు. ఈ ఏడాది 13 మంది మహిళా అథ్లెట్లను అర్జున అవార్డుతో సత్కరించినట్లు ప్రధాని వివరించారు. పద్మ అవార్డుల గురించి ప్రస్తావిస్తూ.. పద్మ అవార్డుల ప్రధానం విషయంలో చాలా మార్పులు జరిగాయని, ప్రస్తుతం ఇవి ప్రజల అవార్డులుగా మారాయని తెలిపారు. సమాజంలో మార్పు కోసం కృషి చేసిన వారికి ఈసారి పద్మ అవార్డులు దక్కాయని నరేంద్ర మోదీ చెప్పారు.


SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

SNEHA CLUB — PAY BACK TO SOCIETY

SNEHA GROUP OF ORGANISATIONS — SNEHA CLUB 23 YEARS CELEBRATIONS

BENEFITS

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme

Your valuable money is Double in 7 Years

Minimum 10,000/- and above

SPS

సంవత్సరానికి 11.00% వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

*షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675

తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604

ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016

తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.

E-mail:snehamacsltd@gmail.com

## కొండలమ్మను దర్శించుకున్న 25 వేలమంది భక్తులు



గుడ్లవల్లేరు జనవరి 28 (ప్రజాపాలన) : కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారిని వేలాది మంది భక్తులు ఆదివారం దర్శించుకున్నారు. శ్రీ కొండలమ్మ దేవస్థానంనలో అమ్మవారిని దర్శించు కున్న 25 వేల మందికిపైగా భక్తులు శ్రీఅమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి వారి మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో క్యూలెన్లు నిండి కిటకిటలాడాయి. ఒక్కరోజే పెద్ద ఎత్తున భక్తులు విచ్చేయడంతో అమ్మవారి ఆలయం వద్ద ఉత్సవ వాతావరణం నెలకుంది. శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు కలుగకుండా అమ్మవారి దర్శనం చేసుకొనుటకు ఆలయం అధికారులు, ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం వీర వెంకట కృష్ణమూర్తి, కార్యనిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు, ఆలయ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

### కొండలమ్మను దర్శించిన డిఆర్వో రోజా



కృష్టాజిల్లా, గుడ్లవల్లేరు మండలం వేమవరంలోవేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారిని కృష్ణాజిల్లా రెవిన్యూ అధికారి పి. రోజా ఆదివారం దర్శించుకున్నారు. వారికీ ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం వీర వెంకట కృష్ణమూర్తి, దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి యొక్క చిత్రపటము, శేష వస్త్రము మరియు ప్రసాదము అందచేశారు. దేవస్థానం కు వచ్చిన డిఇర్వో పి రోజా తొలుత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం దేవస్థానంలో అభివృద్ధిని, ఏర్పాట్లు పరిశీలించిన సంతృప్తి వ్యక్తం చేసిన డిఆర్వో రోజా ధర్మకర్తల మండలి చైర్మన్ మరియు సభ్యులను, అధికారులను అభినందించారు. గుడ్లవల్లేరు తహశీల్దార్ రెహ్మాన్ మస్తాన్, విఆర్వో లు ఆమెవెంట వున్నారు.

## తెదేపా నుండి వైసీపీలోకి వలసలు కండువా కప్పి ఆ హ్వానించిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ జనవరి 28 ప్రజా పాలన ప్రతినిది పట్టణం లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పా టు చేసిన కార్యక్రమంలో కంచికచర్ల మండలం పేరక లపాడు గ్రామానికి చెందిన సొంగా.రాజేష్, బురదగుం ట.విజయ కృషి, దోమా.గోపి, వై.నాగేంద్రబాబు, వై.ప్రే మ్ కుమార్, జి. కోటేష్ మరియు పలువురు యువకు లు తెలుగుదేశం పార్టీని వీడి వైయస్ఆర్ కాంగ్రెస్ పా ర్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి శాసనమండలి స భ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ కండువా లు కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డా క్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకా ల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ది జరుగుతుందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు జగనన్న పాలనతోనే గౌర వం పెరిగిందని.. పేదలు, సామాన్యులంతా జగనన్న పరిపాలననే కోరుకుంటున్నారని తెలిపారు. జగనన్న సహకారంతో నందిగామ నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేసి చూపించామని.. నాలుగున్నరేళ్లలో ఎ మ్మెల్యే గా డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అభివృద్ధి ప్రదాతగా ప్రజల మనసుల్లో స్థానం సంపా దించారన్నారు. తెలుగుదేశం పార్టీకి భవిష్యత్తు లేదని తెలిసి.. ఆ పార్టీలో నుండి అందరూ వైఎస్ఆర్ కాంగ్రె స్ పార్టీలో చేరుతున్నారనివారికి మనస్ఫూర్తిగా ఆ హ్వానం పలుకుతున్నామని చెప్పారుఈ కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదంలో కాలు విరిగిన వ్యక్తికి 7,000 రూపాయలు సాయం అందించిన శ్యామ్ కిషోర్



అవనిగడ్డ ప్రజాపాలన ప్రతినిధి (మోపిదేవి ) మండల పరిధిలో కోక్కిలి గడ్డలోగల ఎన్టీఆర్ నగర్ కు చెందిన రాయన వెంకటేశ్వరరావుకు రోడ్డు ప్రమాదంలో కాలు విరిగింది. విషయం తెలుసుకున్న తోటశ్యామ్ కిషోర్ నాయుడు హుటాహుటిన బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించి 7,000 రూపాయలను బాదితుని కుటుంబ సభ్యులకు అందజేశారు. వెంటనే స్పందించి వచ్చిన శ్యామ్ కిషోర్ నాయుడును వై.ఎస్.ఆర్.సి.పి నాయకులు నందిగం అభిషేక రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో తోట శ్యామ్ కృష్ణ, వై.ఎస్.ఆర్.సి.పి ఎస్సి సెల్ నాయకులు మీసాలు చిట్టిబాబు, నందిగం అశోక్, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ముద్రగడను కలిసిన జనసేన నేతలు



నరసాపురం, జనవరి 28 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీకి చెందిన పలువురు కాపు నాయకులు శనివారం ప్రముఖ కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభంను తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడిలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి ముద్రగడ పద్మనాభం సాదరంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ముద్రగడ పద్మనాభంను జనసేన పార్టీలోకి చేరమని ఆహ్వానించగా ఆయన సానుకూలంగా స్పందించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో సమావేశం అనంతరం తగు నిర్ణయం తీసుకుంటామని తెలిపారని జనసేన పార్టీ నరసాపురం పట్టణ అధ్యక్షుడు కోటిపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నరసాపురం పట్టణ, మండల అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఆకన చంద్రశేఖర్, పార్టీ నాయకులు బొమ్మిడి సునీల్, వలవల నాని, తోట శ్రీధర్, నిప్పులేటి తారక రామారావు, లక్కు బాబి, వల్లభరెడ్డి రామ్ కోటి, మహిళా నేతలు పోలిశెట్టి నళిని, వలవల సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## పాలనలో పారదర్శకతకే వాలంటీర్ వ్యవస్థ

**మాజీ మంత్రి తోట నరసింహం**

**గోకవరంలో వాలంటీర్లు, డ్వాక్రా యానిమేటర్ లతో సమావేశం**



గోకవరం ప్రజా పాలన జనవరి 27: పాలనలో పారదర్శకత ఉండాలనే ఆలోచనతో రూపుదిద్దుకున్నదే వాలంటీర్ వ్యవస్థ అని మాజీ మంత్రి తోట నరసింహం అన్నారు. ఆదివారం గోకవరంలో ఓ ప్రయివేట్ హాల్ లో వాలంటీర్లు, డ్వాక్రా యానిమేటర్ లతో నిర్వహించిన సమావేశానికి తోట నరసింహం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గడిచిన నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వ పథకాలను నేరుగా, పారదర్శకంగా లబ్ధిదారులకు చేర్చుటలో వాలంటీర్లు సేవలు అభినందించదగ్గవన్నారు. వృద్ధాప్య పింఛన్లు పంపిణీలో వృద్ధులకు సకాలంలో పింఛన్ సొమ్ము అందజేయుట దగ్గర నుండి ప్రతీ ఒక్క సంక్షేమ పథకం అమలులో వాలంటీర్లు కీలకం అన్నారు. అదే విధంగా రానున్న రెండు, మూడు నెలలులో లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో అందే విధంగా కృషి చెయ్యాలని వాలంటీర్లకు సూచించారు. అదే విధంగా ఆసరా తదితర పథకాలు అమలుకు డ్వాక్రా యానిమేటర్లు చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో వాలంటీర్లు, డ్వాక్రా యానిమేటర్లు పాల్గొన్నారు.

## బాలికలకు సాయం చేస్తే, భగవంతుని ఆరాధించినట్లే... స్థైర్యానంద సరస్వతీ స్వామీజీ



మచిలీపట్నం జనవరి 28 ప్రజాపాలన :ప్రతి మానవుడు తనకున్న దానిలో కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం మే భగవత్ సేవగా భావించాలని గుడివాడ ప్రణవాశ్రమం అధిపతి పరమహంస పరివ్రాజక స్థైర్యానంద సరస్వతి స్వామి అన్నారు. మచిలీపట్నం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మచిలీపట్నం శాఖ ఆధ్వర్యంలో మచిలీపట్నం పరాస్ పేటలో నిర్వహిస్తున్న ఉచిత బాలికల హాస్టల్ లో స్థైర్యానంద సరస్వతి స్వామీజీ ముఖ్య అతిథిగా పాల్గొని అభిభాషణం చేశారు....చదువుకునే బాలికలకు సాయం అందజేస్తే భగవంతునికి సేవ చేసినట్లే అన్నారు. నిరుపేద బాలికలను దాతలు, విద్యావంతులు దత్తత తీసుకోవాలన్నారు. ఉయ్యూరు ఆర్డిఓ రాజు మాట్లాడుతూ....మానవతావాదం తో ప్రతి ఒక్కరూ బాలికలను ఆదుకునేందుకు ముందుకు రావాల్సి ఉంటుందని తనవంతు గా 20 వేల రూపాయలు హాస్టల్ విద్యార్థు ను లకు సాయం అందజేశారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మచిలీపట్నం శాఖ అధ్యక్షుడు, పి సాయి కృష్ణ ప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ సభా కార్యక్రమాలలో సంస్థ ప్రధాన సలహాదారుడు ప్రముఖ న్యాయవాది, లంకి శెట్టి బాలాజీ మాట్లాడుతూ...సమాజ సేవలో భాగంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అందిస్తున్న సేవలకు సాయం అందజేసేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. మానవ సేవా మాధవసేవ అనే విధంగా మానవతా స్వచ్ఛందసేవ సంస్థ కార్యక్రమాలు జరగడం అభినందనీయం ఆన్నారు. ఈ సందర్భంగా రుద్రా ఫౌండేషన్ చైర్మన్, ఆమంచి లక్ష్మీ దుర్గ మాట్లాడుతూ...ఒక బాలికను దత్తత తీసుకుంటున్నానని, మరో బాలికకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం అన్నారు. ప్రముఖ ఎన్నారై బుచ్చి రాంప్రసాద్ మాట్లాడుతూ... ఎన్నారైల సహాయ సహకారాలతో హాస్టల్ కు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా బుచ్చి రాంప్రసాద్ హాస్టల్ విద్యార్థు ను లకు ఐదువేల రూపాయల సహాయాన్ని అందజేశారు. అలాగే డాక్టర్ బి ధనవంతరి ఆచార్య 5000 రూపాయల విరాళాన్ని హాస్టల్ విద్యార్థు ను లకు అందజేశారు. స్టార్ కళాశాల వ్యవస్థాపకు లు శ్రీరామ్ ఐదు వేల రూపాయలు అందించ గా, బచ్చుల బోసు బాబు నిత్యవసర వస్తువులు, పి. వి. ఫణి కుమార్, శ్రీరామ్ హాస్టల్ విద్యార్థు ను లకు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్, ఉల్లి రంగారావు, వణు కుమార్, ముదిగొండ శాస్త్రి, పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వర రావు, డాక్టర్ బి శ్రీనివాసచార్యులు, అర్బన్ బ్యాంక్ అధ్యక్షుడు, పల్లపోతు సుబ్రహ్మణ్యేశ్వర రావు, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ శైలజ, పి. వి. ఫణి కుమార్, తలశిల దామోదర్, పెద్దిరాజు, కాపవరపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల కుల గణనను వ్యతిరేకిస్తే చరిత్ర హీనులవుతారు

**డాక్టర్ ఎన్ మారేష్ ఏపీ స్టేట్ బీసీ కమిషన్ నెంబర్**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్లో మహా యజ్ఞం లాగా కులగనన ప్రక్రియ కొనసాగుతుంది బీసీ లందరూ కూడా ఒక సువర్ణ అవకాశంగా భావించి తప్పనిసరిగా తమ కులాల యొక్క వివరాలను నమోదు చేసుకోవాలని రాష్ట్రములో ఉన్న 139 బీసీ కులాలకు అప్పీల్ చేస్తున్నాం. దాదాపు 92 సంవత్సరాల తర్వాత గౌరవ ముఖ్యమంత్రి ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దూర దృష్టితో కులగనన ప్రక్రియ ప్రారంభమవటం చారిత్రాత్మకమైన ఘట్టమని దీనిని బీసీ జాతి ఉపయోగించుకోవాలని తెలియజేస్తున్నాం. బీసీల కుల గణన వ్యతిరేకించేవారు చరిత్రలో హీనులుగా మిగిలిపోతారని వీరిని బీసీ సమాజం బీసీ వ్యతిరేకులుగా గుర్తిస్తుందని విషయాన్ని తెలుసుకోవాలి గత ప్రభుత్వాలు బీసీల లెక్కలు తీయుటానికి భయపడితే నేటి ముఖ్యమంత్రి బీసీల పక్షపాతిగా బీసీలకు రాజ్యాధికారంలో రాష్ట్ర సంపదలో వాటా ఇవ్వాలనే మంచి ఉద్దేశంతో నేడు కుల గణన ప్రక్రియను ప్రారంభించడం జరిగింది. ప్రపంచ దేశాలు ప్రశంసించిన సచివాలయ వ్యవస్థ వాలంటరీ వ్యవస్థ ద్వారా పూర్తి పారదర్శకత చిత్తశుద్ధితో కులగనన ప్రక్రియ మహా యజ్ఞం లాగా కొనసాగుతుందని తెలియజేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలన కాలాన్ని బీసీలు స్వర్ణ యుగముగా భావిస్తున్నారని భారతదేశం మొత్తంలో ఎక్కడా కూడా బీసీలకు ఇన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని బీసీలు ముఖ్యమంత్రిగా ఉన్న రాష్ట్రాల్లో కూడా బీసీలకు ఎన్ని సంక్షేమ పథకాలు లేవని తెలియజేస్తున్నాను.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన





అవనిగడ్డ ప్రజాపాలన ప్రతినిధి (చల్లపల్లి)చంద్ర వికాస కేంద్రం నందు మాదివాడ వెంకటకృష్ణ (క్రిస్టియన్) ఆధ్వర్యంలోనిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంద్వారా వైద్యం పేద ప్రజలకుఈ కార్యక్రమం బాగా ఉపయోగపడిందని మాదివాడ వెంకటకృష్ణని పలువురు ప్రశంసించారు, అభినందించారు. ముఖ్యంగానిరుపేదవానికి అందని వైద్య పరికరాలతో సేవలందించారు. టెస్టులు చేశారు. ఈ కార్యక్రమంలో మోర్ల రాంబాబు వైస్ ఎం.పీ.పీ, పంచాయతీ ఉప సర్పంచ్ మమ్మినేని నాని, జనసేన నాయకులు గుడివాక శేషుబాబు, రాయపూడి వేణు, మర్రి గంగయ్యతదితరులుపాల్గొన్నారు. రోగులుపెద్ద సంఖ్యలో హాజరైనారు.

## శ్రీ శ్రీ నాగారమ్మను దర్శించుకున్న కొవ్వలి



నరసాపురం, జనవరి 28 (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణంలోని 31 వ వార్డు చిన్న మామిడిపల్లి గ్రామంలో కొలువైయున్న శ్రీ శ్రీ శ్రీ నాగారమ్మవారి జాతర మహెూత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అఖండ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆయన అఖండ అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడుకు కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు,,కొవ్వలి రామ్మోహన్ నాయుడు అభిమానులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జనవరి 28 ప్రజా పాలన ప్రతినిధిపట్ట ణంలో బలుసుపాడు రోడ్డు టిడ్కో గృహాల సముదా యం వద్ద 13 కోట్లతో నూతన సబ్ స్టేషన్ ను నిర్మి స్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఎలక్ట్రికల్ ఎ స్.ఈ మురళీ మోహన్, డీ.ఈ శ్రీనివాస్ లతో కలసి రా ష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉ దయ భాను శంకుస్థాపన చేశారుఅనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ఉదయభాను మాట్లాడుతూ టిడ్కో గృహ సముదాయానికి అన్ని మౌలిక వసతులు ఏ ర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రూ 13 కోట్లతో 33/ 11 కేవీ సబ్ స్టేషన్, విద్యుత్ స్తంభాలు, లైట్లు, కరెంటు మీటర్ల ఏర్పాటు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చే స్తున్నామని వివరించారు. ఫిబ్రవరి 15లోపు ఇచ్చే 21 బ్లాకులకు పూర్తి సౌకర్యాలు ఉండేలా చేస్తామన్నారు. గత ప్రభుత్వ అసమర్థత వల్లనే ఈ జాప్యం జరిగింద ని దీనిని ప్రజలందరూ గమనించాలన్నారు. మూడు దశల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి మరికొద్ది రోజుల్లో లబ్ధిదారులకు టిడ్కో ఇల్లు అం దిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధు లు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ఎలక్ట్రికల్ ఏఈలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫేమస్ బేకరీ ని ప్రారంభించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ జనవరి 28 ప్రజాపాలన ప్రతినిధి పట్టణం లోని పెద్ద మసీదు వద్దగల ఎమ్.జి ప్యాలెస్ గ్రౌండ్ ఫ్లోర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన "ఫేమస్ బేకరీ (కేక్ స్వీట్స్)" ను శాసనసభ్యులు డాక్టర్ మొండితో క జగన్ మోహన్ రావు ఆదివారం ప్రారంభించి, ని ర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

ఆదివారం 29, జనవరి 2024

# నాటి బాణమే.. నేటి బల్లెం!

తాడేపల్లి ప్యాలెస్ వణుకుతోంది. పులి మీద పుట్రలా ఎన్నికల ముంగిట ఈ తలపోటు ఏమిటా? అని కలవరపడుతోంది. అధికారం ఉపయోగించి చంద్రబాబును, ఆయన దత్తపుత్రుడిని ముప్పుతిప్పలు పెడుతున్నామని సంతోషిస్తున్న వేళ, ఇంటిపోరు తలపోటుగా మారుతోందని ఆవేదన చెందుతోంది. 2019 తర్వాత తాడేపల్లి ప్యాలెస్ ఇంతలా వణకడం ఇప్పుడే అని అంతఃపుర భోగట్టా. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఇంతలా కలవరపాటుకు గురిచేస్తున్నది మరెవరో కాదు.. ఆయన సొంత చెల్లి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలనే. తెలంగాణలో సొంత పార్టీ ఏర్పాటు చేసుకుని రాజకీయ రణ క్షేత్రంలో తేలిపోయిన షర్మిల, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలోకి అడుగిడినా తమకు కలిగే నష్టం ఏమీ ఉండదని జగన్ అండ్ కో ఇప్పటిదాకా తలపోశారు. అయితే వారి అంచనాలకు భిన్నంగా షర్మిల ఇప్పుడు జగన్మోహన్ రెడ్డినే ప్రత్యేకంగా టార్గెట్ చేసుకుని విమర్శలు చేస్తున్నారు. చంద్రబాబు అండ్ కోను పెత్తందార్లుగా పోల్చుతూ పేదలను మభ్యపెట్టి లబ్ధి పొందాలనుకున్న జగన్‌కు ఇప్పుడు షర్మిల రూపంలో బెడద వచ్చిపడింది. ముఖ్యమంత్రి నైజాన్ని ఆమె పూసగుచ్చినట్టు వివరిస్తున్నారు. దీంతో ఆయన ఉలిక్కిపడుతున్నారు. ప్రస్తుత ఎన్నికల రణక్షేత్రంలో అన్నాచెల్లెలు నేరుగా తలపడుతున్నారు. జగన్ నోటి నుంచి వస్తున్న ప్రతి మాటకు షర్మిల కౌంటర్ ఇస్తున్నారు. దీంతో జగన్ శిబిరం ఆత్మరక్షణలో పడిపోయింది. తనకు వ్యతిరేకంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ చేతులు కలిపిన వేళ ఇంటిగుట్టు రచ్చకెక్కడాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతున్నారు. పీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే షర్మిల నేరుగా తనను ఎటాక్ చేస్తుందని జగన్ ఊహించలేదు. ముఖంలో అమాయకత్వాన్ని ప్రదర్శిస్తూ.. తాను మంచి చేస్తుంటే తన ప్రత్యర్థులందరూ ఏకమై తనని ఒంటరి వాడిని చేస్తున్నారని ప్రజలను నమ్మించి సానుభూతి పొందాలనుకున్న జగన్ ప్రయత్నాలకు షర్మిల గండికొడుతున్నారు. అందరూ కాకపోయినా చాలామంది అనుకుంటున్నట్టు జగన్ మంచివాడు కాదనీ, రాజశేఖర రెడ్డి కుటుంబం చీలిపోవడానికి అతడే కారణమని షర్మిల తేల్చిపడేశారు. ఇవాళో, రేపో 'హూ కిల్డ్ బాబాయ్?' అని కూడా ప్రశ్నించవచ్చు. రక్తం పంచుకుని పుట్టిన తనకు జగన్‌రెడ్డి చేస్తున్న ద్రోహాన్ని కూడా ఆమె పూసగుచ్చినట్టు వివరిస్తున్నారు. దోచుకోవడం, దాచుకోవడం మినహా ప్రజలకు మేలు చేయాలన్న ఆలోచనే జగన్‌కు లేదనీ, రాష్ట్రంలో అభివృద్ధి కనుమరుగైందనీ, తమ తండ్రి రాజశేఖరరెడ్డి పాలనకు, జగన్‌రెడ్డి పాలనకు పోలికే లేదనీ షర్మిల తేల్చిపారేశారు. ఆమె విమర్శల ప్రభావం ప్రజలపై ఎంత మేర ఉంటుంది? అధికార, ప్రతిపక్షాలలో ఎవరికి ఎక్కువ నష్టం చేస్తుందో తేలవలసి ఉన్నప్పటికీ ప్రస్తుతానికైతే జగన్‌కు మనశ్శాంతి లేకుండా పోయింది. మరోవైపు రానున్న ఎన్నికల్లో పార్టీ టికెట్ల తిరస్కరణకు గురైన ఎమ్మెల్యేలు ధిక్కార స్వరాలు వినిపిస్తున్నారు. షర్మిల రంగ ప్రవేశం చేసి అంతఃపుర రహస్యాలను బట్టబయలు చేస్తుండటంతో జగన్‌కు నిద్రపట్టని పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. నిజానికి ముఖ్యమంత్రి భార్య భారతీరెడ్డి ఈ వారంలో లండన్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. అయితే పార్టీలో అంతర్గత పోరుకు తోడు అంతఃపుర రహస్యాలను కూడా షర్మిల పూసగుచ్చినట్టు చెబుతూ రావడంతో భర్త జగన్‌కు ఈ పరిస్థితులలో తోడుగా ఉండడం కోసం ఆమె తన పర్యటనను రద్దు చేసుకున్నారు. దీన్నిబట్టి షర్మిల ఎటాక్ ప్రభావం జగన్‌రెడ్డిపై తీవ్రంగానే ఉందని అర్థం చేసుకోవచ్చు. అధికార బలంతో ప్రత్యర్థులను కేసులలో ఇరికిస్తూ, కుట్రలు, కుయుక్తులతో ప్రతిపక్షాలపై దుష్ప్రచారం చేస్తూ ఇంతకాలం పబ్బం గడుపుతూ వచ్చిన జగన్, ఇప్పుడు తన సోదరే తన నిజ స్వరూపాన్ని విడమర్చి చూపిస్తూ రావడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రత్యర్థుల ఆరోపణలకు, విమర్శలకు సమాధానం చెప్పలేని పరిస్థితి ఉన్నప్పుడు ఎదురుదాడి చేయడం వైఎస్ కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్య. ఇప్పుడు తండ్రి బాటలోనే జగన్మోహన్ రెడ్డి కూడా ఎదురుదాడినే ఎంచుకున్నారు. వేట కుక్కల కంటే హీనమైన సోషల్ మీడియా సైన్యాన్ని, తనపై ఈగ వాలనివ్వని ఉన్మాద మూకను ఇప్పుడు రక్తం పంచుకు పుట్టిన షర్మిలపైకి ఉసిగొల్పారు. దీంతో ఆమె వ్యక్తిత్వ హననం ప్రారంభమైంది. షర్మిల వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ విమర్శలు చేయడం మొదలెట్టారు. ఆమె మొదటి పెళ్లి గురించి కూడా ప్రస్తావిస్తున్నారు. ఆమె రెడ్డి ఎలా అవుతారని ప్రశ్నిస్తున్నారు. మంత్రులతో పాటు సజ్జల అండ్ కో కూడా రంగంలోకి దిగి ఆమెను తిట్టిపోస్తున్నారు. అయితే షర్మిల తనపై వచ్చిన విమర్శలకు బెదరకుండా జగన్మోహన్ రెడ్డి నైజాన్ని పూసగుచ్చినట్టు వివరిస్తున్నారు. గతంలో తాను ఎందుకు పాదయాత్ర చేయవలసి వచ్చిందో, ఎవరు కోరితే పాదయాత్ర చేశానో కూడా వివరిస్తూ భారతీరెడ్డి పాత్రను కూడా బయటపెడుతున్నారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత జగన్‌రెడ్డి ఎలా మారిపోయారో చెప్పుకొస్తున్నారు. గడచిన ఐదేళ్లలో తాను రెండే పర్యాయాలు తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లిన విషయాన్ని గుర్తుచేస్తూ, తాను ఏమీ ఆశించకుండానే జగన్‌రెడ్డి కోసం పనిచేశానని చెప్పారు. జగన్ కిరాయి మూక తనపై విమర్శలకు స్వస్తి చెప్పని పక్షంలో మరిన్ని రహస్యాలను ఆమె బయటపెట్టవచ్చు. రాజశేఖర రెడ్డి కుటుంబం చీలిపోవడానికి జగన్‌రెడ్డి కారణం అంటూ అందుకు తన తల్లి విజయలక్ష్మి సజీవ సాక్ష్యం అని చెప్పడం ద్వారా ప్రత్యర్థుల నోళ్లను ఆమె మూయిస్తున్నారు. షర్మిల తన ఇంటి పేరును వైఎస్‌గా చెప్పుకోవడాన్ని కూడా జగన్ మద్దతుదారులు ప్రశ్నిస్తున్నారు. దీంతో రాజశేఖర రెడ్డి బిడ్డగా తనకు ఆ హక్కు ఉందని, తన కుమారుడికి రాజశేఖర రెడ్డి స్వయంగా తన తండ్రి రాజారెడ్డి పేరు పెట్టిన విషయం నిజం కాదా? అని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి నుంచి తాను ఏమీ ఆశించలేదని, తాను ఏదైనా ఆశించి ఉంటే ఆ మాట తన తల్లి విజయలక్ష్మితో చెప్పించగలరా అని సూటిగా ప్రశ్నించడంతో జగన్ శిబిరం ఆత్మరక్షణలో పడిపోయింది. 'పులి కడుపున పులే పుడుతుంది' అంటూ తాను రాజశేఖర రెడ్డి వారసురాలినే అని చెప్పుకొనే ప్రయత్నం చేస్తున్నారు. మొండితనం విషయంలో జగన్ కంటే షర్మిల రెండు ఆకులు ఎక్కువే చదివారు. అయితే అధికారం తోడు కావడంతో రాజశేఖర రెడ్డి కుటుంబంలో అత్యధికులు జగన్‌రెడ్డితోనే ఉన్నారు. షర్మిల ఒక రకంగా ఒంటరి వారు అయ్యారు. అయినా ఆమె అదరడం లేదు బెదరడం లేదు. తనపై షర్మిల విమర్శల పదును పెరగడంతో స్వయంగా జగన్‌రెడ్డి రంగంలోకి దిగి చంద్రబాబు తరఫున ఆమె కూడా స్టార్ క్యాంపెయినర్‌గా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాజకీయాలలో ఒక కుటుంబంలోని వాళ్లు.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన దినపత్రికలో ప్రచురించబడును**

# 75 యేండ్ల గణతంత్ర లౌకిక రాజ్యంలో ..

సౌభ్రాతృత్వం, మత సామరస్యం అనుభవ పూర్వక మయ్యేదెన్నడు... భారతదేశానికీ స్వాతంత్ర్యం వచ్చి 77 సం॥రాలు అయింది. ఇండియన్ సోవెరీన్ సెక్యూలర్ డెమోక్రటిక్ రిపబ్లికన్ కంట్రీ గా నామకరణం చేసుకొని 74 సం. రాలు గడిచి 75వ సంవత్సరం లోకి అడుగు పెడుతున్నాం. దాదాపుగా మూడు సంవత్సరాలు కష్టపడి, ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించి పరిశోదించి భారత దేశ సమయఖ్యతకు సార్వాభౌమాత్వానికి లోటు రానీయకుండా భిన్న జాతులు భిన్న సంస్కృత్తులు, భిన్న భాషలుకలిగి , ఐక్యత లేని భిన్న రాజా వంశీకులు, జామిందారులు భూస్వాముల పాలనలోని, మనుషులను మనుషులుగా గుర్తించబడని అంటరాని తనం అమలు చేసే మతాది కారులు పీఠాధి పతులు ఉన్నదేశానికి రాజ్యాంగం రాయడం ఎంత కష్టమైన కార్యక్రమమో తెలియనిది కాదు. అటువంటి బృహత్తర కార్యాన్ని తన భుజస్కంధ్దాలపై వేసుకుని దాదాపుగా 3సంవత్సరాలు పరిశోదించి భారత దేశ గ్రామీణ వ్యవస్థ లను పరిశీలించి, భారత దేశ సమస్త ప్రజల సము న్నతికి ఐక్యత కు సోదర భావం పెంపోందించ చేయడానికి ప్రపంచం లోనే అతి పెద్దదయిన రాజ్యాంగం తన స్వహాస్తాలతో రాసిన భారత రత్న డా॥బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా నదీ తీరాన, విజయవాడ నగరం నడిబొడ్డున ప్రపంచం లోనే అతి ఎత్తు అయిన125 అడుగుల నిర్మించి ఆవిష్కరణ చేసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తనని తాను గౌరవించుకోంది. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వై యస్ జగన్ మోహన్ రెడ్డి గారిని అభినందించి తీరవలసిందే. విజయవాడ నగరం ప్రజా ఉద్యమాలకు నెలవైన నగరం ఇక్కడ ఎన్నో కమ్యూనిస్ట్ ఉద్యమాలు దళిత . ఉద్యమాలు నాస్తిక ఉద్యమాలు జరిగాయి. ఇప్పుడు అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టించిన చోట ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ ఆధ్వర్యంలో డా॥కత్తి పద్మారావు గారి నాయకత్వం లో లక్ష మంది మహిళల తో ప్రతి మహిళకు రెండు ఎకరాలు భూమి కావాలని పెద్ద మహాసభ ధర్నా జరిగింది. ఆనాడు విజయవాడ లోని వీధులన్నీ దళిత మహిళలతో నిండిపోయాయి. ఎవరి బువ్వ వాళ్ళు, ఎవరినీళ్లు వాళ్ళు తెచ్చుకొని ఆ మహాసభను ఆంధ్రప్రదేశ్ దళిత మహిళా సంఘం విజయవంతం చేసింది. ఆవిధంగా అప్పుడే అక్కడ అంబేద్కర్ ఆలోచనా విధానం వర్ధిల్లాలని, ప్రతికుటుంబానికి రెండు ఎకరాలు భూమి ఇవ్వాలని నినాదాలతో ఆ సభా ప్రాంగణమంతా మార్మోగిపోయింది. బహుశా అందుకే ఆయన అక్కడ కొలువు తీరాడేమో. ఆ మహానుభావుడి కలలు పండే రోజు వచ్చి దళితులు రాజ్యధికారానికి రావచ్చేమో. ఆరోజు త్వరలో రావాలని ఆశిద్దాం. దళితుల ఉద్యోగులందరూ ఒక సంఘంగా ఏర్పడి ప్రమోషన్‌లలో తమకు జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేసేందుకు సమయత్తమవుతున్న దశలో విజయవాడ లో అంబేద్కర్ విగ్రహం ప్రతి ష్టించాలని దళిత ఉద్యో గసంఘాలు భావిం చాయి. 1980దశకం చివర్లో అంబేద్కర్ విగ్రహం తుమ్మల పల్లి కళాక్షేత్రం ముందు ప్రతిష్టించడానికి పెద్ద యుద్ధమే చేయవలసి వచింది. అయితే దానికి కావాలసిన సమావేశలు, సంప్రదిం పులు, నగర పాలక సంస్థ అనుమతులు ఎన్నో అవంతరాలను ఎదుర్కొని సాధించారు. అయితే విజయవాడ లోని కొందరు ప్రముఖులు రాత్రికి రాత్రే అంబేద్కర్ విగ్రహం కోసం కేటాయించిన స్థలంలో కే సి పి పైలాన్ నిర్మించారు. అది ఎందుకు గుర్తుగా నిర్మించారో ఎవరికీ తెలియదు. అంబేద్కర్ విగ్రహాన్ని అడ్డుకున్న అగ్రకుల అహంకారానికి ప్రతీక ఆ పైలాన్ అని కొంతమంది దళిత నాయకులు అంటారు. ఆ తర్వాత ఆ పైలాన్ ప్రక్కన అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టహించడం జరిగింది. ఆ రోజుల్లో ఎక్కడ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చెయ్యాలన్న ఎంతో పోరాటం చేయవలసి వచ్చేది. అందుకే ఎక్కువగా దళిత వాడలోనూ, దళిత పల్లెల్లోను అంబేద్కర్ విగ్రహాలు వెలిసాయి. ఇప్పటికీ ఈ దేశంలో కొందరు అగ్రకుల అ హంకారులు ప్రధాన కూడళ్ళలో ఆ మహనీయుని విగ్రహం నిర్మాణానికి ఒప్పుకోరు. ఇది ఒక సామాజిక సాంఘిక సమస్య మాత్రవే కాదు. దళితుల అభ్యున్నత్తిని వారి స్వేచ్ఛా స్వాతంత్ర్యలను అడ్డుకునే కుల అహంకార పూరిత చర్యగా దళితులు అర్థం చేసుకుంటున్నారు. అందుకే దళితులు రాజాకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఏదగవలసిన అవసరం గుర్తించారు. దానికి మరో దళిత స్వాతంత్ర పోరాటం లాగా దళిత స్వాతంత్ర స్వేచ్ఛా సమానత్వం కోసం ఎంతో విజ్ఞత తో రాజకీయ పోరాటం చేయవలసిన అవసరం ఉంది. అందుకు ప్రతి అంబేద్కర్ విగ్రహానికి అనుభందంగా ఒక గ్రంధాలయం ఏర్పాటు చేసుకోవాలి. అక్కడ నిత్యం,అధ్యయనం, రాజకీయ శిక్షణ అంబేద్కర్ భావజాలా వ్యాప్తి జరగాలి. ప్రతి దళిత కుటుంబం లోను ప్రతి బడిలోనూ అంబేద్కర్ సాహిత్యం, రాజ్యాంగం భోదించాలి. లేకపోతే మతోన్మాద భావజాలం తలకెక్కించే దుర్మార్గ కార్యక్రమం చేపాట్టానికి కొన్ని మతోన్మాద సంస్థలు తమ ప్రణాళికను అమలు చేస్తున్నాయి. దీ నిని ఈ దశలోనే అడ్డుకొలసిన అవసరం ఎంత అయినా ఉంది. ఇటువంటి కీలక దశలో విజయవాడ నగరం నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ చేయడం ముఖ్యమంత్రి జగన్ వేసిన పెద్ద ముందడుగు గా అభివర్నించవచ్చు. అయితే ఈ విగ్రహం ఆవిష్కరణ సమయంలో సామాజిక సమతా మహాసభ లో ఈ విగ్రహం కోసం పోరాటం చేసిన ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, దళిత ఉద్యమ నిర్మాత,1989 ప్రీవెన్షన్ ఆఫ్ ఎస్సీ ఎస్టీ అట్రోసిటీ యాక్ట్ సృష్టి కర్త అభినవ అంబేద్కర్, మహాకవి డా!!, కత్తి పద్మారావు గారిని ఆహ్వానించి గౌరవంగా సత్కరించినట్టు అయితే ముఖ్యమంత్రి జగన్ నిజంగా దళిత ఉద్యమాన్ని వారి ఆశలను అంబేద్కర్ ఆశయాలను తీర్చే నాయకుడిగా దళిత సమాజం భావించేది. ఆ పని ఆయన చేయకపోవడం ఎంతో విచారించాలిసిన విషయం. ముఖ్యమంత్రి జగన్ గారు కత్తి పద్మారావు గారికి వై యస్ ఆర్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డు ఇచ్చినపుడు ఆయన యెడల చుపిన ప్రేమ వాత్సల్యం, గౌరవం జగన్ గారి మైలేజ్ అమాంతం పెంచేసింది. ఇప్పుడు కూడా అలా చేయవలసింది, కానీ చెయ్యలేదు. మేరుగ నాగార్జున గారు కూడా కత్తి పద్మారావు గారి పేరు ప్రస్థావించ లేదు. ఇది ప్రభుత్వం పొరబాటు చర్య. ఇప్పటికే దళితుల్లో జగన్ గారి పట్ల వ్యతిరేకత ఉంది. అది ఇంకా పెరగకుండా ఉండాలంటే దిద్దుబాటు చర్యలు చేపట్టాలి. నిజానికి గత ఎన్నికల్లో జగన్ గెలవటానికి కారణం దళితులే అన్నది సుస్పష్టం. వారి పథకాలు రద్దు చేసి జగన్ దళితులకు ద్రోహం చేసాడనే వాదం బలంగా ఉంది. ఈ తప్పుని ఇప్పటివరకు ఈ ప్రభుత్వం సరిదిద్ద కోక పోవడం గమనార్హం. ఇప్పటికయినా ఈ 74వ ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా అంబేద్కర్ పేరిట ఒక వెయ్యి కోట్లతో నిధిని ఏర్పాటు చేసి దానిపై వచ్చే వడ్డీతో ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ రాష్ట్ర అవార్డు ను ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం ఒకరికి ప్రధానంచేయడం, ప్రత్యేకంగా దళిత కళలను ప్రోత్సహించడం, జానపద కళలను, కళాకారులను, దళిత రచయితలను గుర్తించి గౌరవించడం ఈ ప్రభుత్వం చేయవలసిన పని. ఆ విధంగానైనా అంబేద్కర్ భావజాల వ్యాప్తికి ముఖ్యమంత్రి స్ఫూర్తి దా యకమైన ఒక ప్రణాళిక బద్ధమైన కార్యక్రమం ఏర్పాటు చేసి తన నిజాయితీ ని నిరూపించు కోవాలసిన అవసరం ఉంది. అంతేగాని కేవలం అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి ఆవిష్కరణ చేసినంత మాత్రాన అభినవ అంబేద్కర్లు కాలేరు. ఇది ఎంత త్వరగా గ్రహించి అంత త్వరగా అంబేద్కర్ ఆశయాలతో ముఖ్యమంత్రి గారు పనిజెస్తే అంత మంచిది. అది ఈ ప్లాటినం జూబ్లీ గణతంత్ర దినోత్సవ సంవత్సరం లో ఆ మహనీయుడు అంబేద్కర్ గారికి ఇచ్చిన ఘన నివాళి అవుతుంది. ఆయన మార్గంలో సాగుదాం....

**గడ్డం విజయరావు**

# 'మరేటంతారు బాబూ'

"జన్మ ధన్యం అయిపోయిందనుకో! ఆ బాలరాముడి విగ్రహం దర్శించుకోవడం నిజంగా నా అదృష్టం. ఇహ అక్కడ ఏర్పాట్లూ, ఆ జన సందోహం-ఏమైనా అతగాడు కారణ జన్ముడయ్యా!" అంటూ పరవశించిపోతున్నాడు అప్పలాచారి. అతగాడిది అయోధ్య పర్యటనను తలుచుకుని వచ్చిన పారవశ్యమో లేక మా ఆవిడ ఫ్రెష్‌గా వేసిన ఫిల్టర్ నుండి దిగిన డికాషన్‌తో కలిపిన కాఫీ తాగినందువలన కలిగిన పారవశ్యమో నేను తేల్చుకోలేకపోతున్నాను. "అక్కడికి వెళ్ళలేకపోయామే అన్న దిగులు తప్ప మేం కూడా ఇక్కడ నుంచే టీవీల్లో అంతా చూస్తూనే వున్నాం అన్నగారూ! అంతా మోడీ గారి చలవే అనుకోండి'' అంటూ తోడైంది నా సతీమణి. ఆ పక్కనే ఇస్త్రీకి తీసుకెళ్ళిన బట్టల లెక్కకి, తెచ్చిన బట్టల లెక్కకి సరి చూస్తున్నాడు మా అబ్బాయి. బట్టలు తెచ్చిన అప్పారావు అప్పలాచారి చెప్పినది తలాడిస్తూ వింటున్నాడు. తాను చెప్పేదాన్ని తలాడిస్తూ వినే శ్రోత దొరికితే అప్పలాచారి రెచ్చిపోతాడు. అందుకే నేను భయపడుతున్నాను. ఇంతలో "బాబూ! అయితేటి? తవుఉరు అంతదూరం రాముడిని సూడ్డానికా ఎల్లారు ? మనూరి కోవెల్లో ఉన్నోరు రాముడు కాదంతారేటి ఐతే ?" అంటూ అప్పారావు సందేహం వెలిబుచ్చాడు.''ఓరి వెర్రివాడా ! అయోధ్యలో ఐదు వందల సంవత్సరాల తర్వాత మళ్ళా రాముడు తిరిగొచ్చాడోరు ! మరి వెళ్ళొద్దూ?" అన్నాడు ఆచారి. "బాబూ! నాను మీలా సదూకున్నోడిని కాదు. అంచాత ఎర్రి మొర్రి పెశ్నలే నాకు వత్తాయి. తవుఉరు మరోలాగ అనుకోకండా మా అగ్గేనాన్ని మన్నించాల మరి. ఏటంతారు? అంచాత నా డౌటేటంటే మరి ఈ ఐదొందల ఏళ్ళూ ఆ రాముడు ఎక్కడికి పోనాడు? ఎందుకు పోనాడు? మనూర్లో ఎలిసిన రాములోరు, తమరు అంత దూరం ఎల్లి సూసొచ్చిన రాములోరు ఒక్కరేనా ? కాదా? మనూర్లో మొక్కితే రాములోరు నా మొక్కు తీర్చడా? ఆయనగోరు నా మొక్కు తీర్సాలంటే నాను అయోధ్య దాకా ఎల్లి రావలసిందేనా? ఏటి? ఏటంతారు ?'' అని చాలా



వినయంగా, భక్తి పూర్వకంగా, పరవశంతో అడిగాడు అప్పారావు (ఫిల్టర్ కాఫీ తాగకపోయినా కూడా). అప్పలాచారి అప్పారావు సందేహాలను తీర్చడానికి ఉపక్రమించేడు. " అసలు ఐదు వందల ఏళ్ళ క్రితం రాములవారి ఆలయాన్ని ఒక దుర్మార్గుడు, పరాయి మతస్తుడు " అంటూ ఆరంభించగానే నాకర్ధమైపోయింది. అప్పలాచారిని అప్పుడు గనక ఆపకపోతే అతగాడు భోజనాలదాకా మా ఇంట్లోనే సెటిలైపోతాడు. అందుచేత "ఇదిగో అప్పారావ్ ! నీకు వేరే ఇళ్ళల్లో ఇవ్వవలసిన ఇస్త్రీ బట్టలు లేవా ఏమిటి?" అని గుర్తు చేశాను. "అయ్ బాబోయ్ ! నేకపోవడమేటి బాబూ ! శానా ఉన్నాయి. కాపోతే ఆచారిగారి లాంటి గొప్పోరు ఎదుట బడితే మరి డౌట్లు అలా వొరసపెట్టి తరుముకుంటూ ఒచ్చేస్తాయి గదా ! నానైతే ఇప్పుడెల్తాగానీ ఆచారిగోరూ ! నాకు ఇంకా మరికొన్ని డౌట్లు ఉన్నాయండీ, సెప్పుకోమంటారా? ఇప్పుడు సెప్పేస్తాను. ఆనక తవఉరు మల్లీ ఒచ్చినప్పుడు కనిపెట్టుకుని ఉండి గబుక్కున వొచ్చేస్తాను. అప్పుడు ఈ డౌట్లన్నీ తీరిసీయాల తవఉరు. ఏటంతారు ?" అన్నాడు. భక్తుడికి వరం ఇచ్చిన భగవంతుడి పోజు పెట్టి అప్పలాచారి "అడుక్కో నీ డౌట్లు" అన్నాడు. "మరేమోనండీ, అల్లప్పుడెప్పుడో త్రేతాయుగం నాడు రాములోరు లవకుశులకి రాజ్యం వొప్పజెప్పి సరయూ నదిలో దిగి అవతారం సాలించీసినారని కోవెల్లో పూజారిగారు సెప్పినారు. అంతే గాదండోయ్ం! రాములోరు ఇష్ణువు అవతారం అని సెప్పినారు. ఇష్ణువు ఒకోకసారి ఒక్కో అవతారంలో బూమ్మీదకొచ్చి పాపాలు సేసి నోల్లందరినీ సిచ్చించి మళ్ళీ ఎలిపోతారని కూడా సెప్పినారు. ఒకపాలి వొచ్చిన అవతారంలో మళ్ళీ రారని, ఈమారు గనక వొత్తే కలికి అవుతారంలో గుర్రం ఎక్కి కత్తొట్టుకుని వొచ్చి కసా బిసా పాపుల్ని ఏసేస్తారని కూడా సెప్పారండీ. మరి మా పూజారిగోరు సెప్పింది కరెట్టే అయితే ఇప్పుడు రాముడు మళ్ళీ రావడం అంతారేటండీ ? పూజారిగోరు తప్పా? తమరు సెప్పింది తప్పా? తెలక అడిగి నాను బాబూ, మరేటనుకోకండి." అప్పలాచారి ఏం చెప్పాలో తేల్చుకోక మునుపే "బాబూ ! ఇంకో డౌటండి. మనూర్లో బూవుఉల్ని కబ్జా సేయిస్సి రీలెట్టేట్లో (అనగా రియల్ ఎస్టేట్ లో అని చదువరులు గమనించ ప్రార్ధన) కోట్ల లెక్కన అమ్మేసిన పాపాల బైరవుడు యీర య్యగోరు అయోధ్యలో గుడి కట్టడానికి ఏబై కోట్లంపినాడంట. పత్రికల్లో కూడా ఆ యినయం అచ్చేసేరు. తవఉరు సూసివుంటార్లెండి. ఇంతకీ ఆ ఏబై కోట్లూ కర్సెట్టి గుడి కడితే అక్కడ రాములోరు ఉండడానికి ఒప్పుకుంతారా బాబూ ?""ఆగండాగండి బాబూ ! ఇంకొక్క డౌటుంది మరి. ఈ మద్దెన డిల్లీలో పార్లమెంటుకి కొత్త బిల్డింగు శానా గొప్పగా కట్టినారంట కదండీ బావూఉ మరా బిల్డింగుని వోపెనింగు సేయించడానికి మన దేశానికే పెద్ద దిక్కు, మన రాష్ట్రపతిగోరు, ఆ యమ్మగోరి .." అని పేరు కోసం అప్పారావు తడుముకుంటూంటే మా అబ్బాయి "ద్రౌపది ముర్ము" అని అందించాడు. "మా బాబే !'' అని మురిపెంగా మా వాడిని మెచ్చుకుని అప్పారావు కొనసాగించేడు. "అదేనండి , ఆ యమ్మగోరిని పిలవలేదెందుకని అడిగితే ఆ యమ్మ బరత ఇప్పుడు లేరు గదా. యితంతువులు పేరంబించకూడదు కదా అని ఊల్లో తమబోటి పెద్దలు సెప్పేరండి మరి. అటువంటప్పుడు రాములోరి గుడిని వెూడీగోరు పేరంబించడం ఏటని అదేదో పేద్ద మటం పెద్ద గోరు..(పూరీ శంకరాచార్య అని మళ్ళీ మావాడు అందించేడు) అడిగినారట గదా. మరి ఆ మటం పెద్ద రైటా ? మోడీ గోరిసేత గుడిని పేరంబం సేయించిన పెద్దలు రైటా? నాకైతే ఏటీ బోదపడకండా ఉన్నాది. "రాములోరంటే నాకు శేనా ఇష్టం. ఆయనగోరికి దేశం నిండా ఎక్కడ బడితే అక్కడ గుళ్ళు ఉన్నాయి. మరి బద్రాశెలంలో గుడి కట్టినదానికి అయిన కరుసంతా ఆ రాములోరే సొయంగా తెచ్చి ఆ తానీషాకి దరిశెనం ఇచ్చి మరీ సెల్లుబాటు సేసేరు. అంత లెక్కైన దేవుడు మరి అలాంటి రాములోరికి మళ్ళీ ఇప్పుడు ఇంకో గుడి కట్టడం ఏంటో, అందుకోసం శేనామంది తాలూకు నెత్తురు పారడం ఏంటో, అరదం కావడం లేదు బాబూ."""మాబోటోల్లు తిండికి లేకుండా ఇబ్బందులు పడుతూంటే ఆ సంగతి వొదిలేసి కోట్లకి కోట్లు కరుసెట్టి లచ్చ గుడులున్న తనకి మల్లీ ఇంకో గుడి కట్టమని గాని రాములోరు ఎవురికైనా సెప్పినాడా ?

# 23 రాష్ట్రాలకు భాజపా ఎన్నికల ఇన్‌చార్జ్‌లు

## లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కీలక నియామకాలు




**న్యూఢిల్లీ:** దేశవ్యాప్త ఎన్నికల ప్రచారానికి కొద్దినెలల ముందు అధికార భారతీయ జనతాపార్టీ కీలక నియామకాలు చేపట్టింది. 23 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఎన్నికల ఇన్‌ఛార్జ్‌లు, కో-ఇన్‌రార్జ్‌లను నియమించింది. రానున్న లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా ఈమేరకు శనివారం నియామకాలు చేపట్టారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డేను బీహార్ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా నియమించగా, బీజేపీ రాజ్యసభ సభ్యుడు, జార్ఖండ్ మాజీ యూనిట్ చీఫ్ దీపక్ ప్రకాశ్‌కు కో ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం తావ్డే బీహార్‌లో బీజేపీ రాజకీయ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా ఉన్నారు.

- బీజేపీ ఉపాధ్యక్షుడు బైజయంత్ జయ్ పాండాను ఉత్తరప్రదేశ్ ఎన్నికల ఇన్‌చార్జిగా, జాతీయ ప్రధాన కార్యదర్శి దుష్యంత్ కుమార్ గౌతమ్‌ను ఉత్తరాఖండ్‌కు ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా నియమించారు.
- రాజ్యసభ సభ్యుడు లక్ష్మీకాంత్ బాజ్‌పాయ్‌ని జార్ఖండ్ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా పేర్కొన్నారు.
- మరో రాజ్యసభ సభ్యుడు, త్రిపుర మాజీ సీఎం బిప్లబ్ కుమార్ దేబ్‌ను హర్యానా ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా, సురేంద్ర నగర్‌ను కో-ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించారు.
- యూపీ మాజీ మంత్రి మహేంద్ర సింగ్‌ను మధ్యప్రదేశ్‌కు బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. ఇక్కడ కో-ఇన్‌చార్జిగా సతీష్ ఉపాధ్యాయ్ వ్యవహరిస్తారు.
- గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ పంజాబ్ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు. ఇక్కడ జాతీయ కార్యదర్శి నరీందర్ సింగ్‌కు కో-ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. రూపానీ చండీగఢ్ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా కూడా వ్యవహరిస్తారు.
- ఉత్తరప్రదేశ్ మాజీ మంత్రి శ్రీకాంత్ శర్మను హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల ఇంఛార్జిగా నియమించింది. సంజయ్ టాండన్ కో-ఇన్‌చార్జిగా వ్యవహరిస్తారు.
- రాజ్యసభ సభ్యుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి రాధామోహన్ దాస్ అగర్వాల్‌ను కర్ణాటక ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా, సుధాకర్ రెడ్డిని కో-ఇన్‌చార్జిగా నియమించింది.
- జమ్ము-కాశ్మీర్‌లో రాజకీయ వ్యవహారాల కో-ఇన్‌చార్జి ఆశిష్‌సూద్ గోవా ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు. గుజరాత్ ఎమ్మెల్యే పూర్ణేష్ మోడీని డామన్ మరియు డయ్యూ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా నియమించారు, దుష్యంత్ పటేల్‌కో-ఇన్‌చార్జిగా ఉన్నారు.
- అరుణాచల్ ప్రదేశ్ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా అశోక్ సింఘాల్ నియమితులయ్యారు. బీజేపీ జాతీయ కార్యదర్శి, అండమాన్ నికోబార్ రాజకీయ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ వై సత్యకుమార్ కేంద్ర పాలిత ప్రాంతానికి ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు.
- జమ్ము-కాశ్మీర్, లడఖ్‌లలో రాజకీయ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా ఉన్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ రెండు కేంద్ర పాలిత ప్రాంతాలకు ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు.
- ఉత్తరప్రదేశ్‌కు చెందిన పార్టీ రాజ్యసభ సభ్యుడు విజయ్‌పాల్ సింగ్ తోమర్‌ను ఒడిశా ఎన్నికలకు ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. ఛత్తీస్‌గఢ్ ఎమ్మెల్యే లతా ఉసెండి కో-ఇన్‌చార్జిగా ఉన్నారు.
- పుదుచ్చేరిలో బీజేపీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నిర్మలా కుమార్ సురానాకు ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా కూడా బాధ్యతలు అప్పగించారు. బీహార్ బీజేపీ ఎమ్మెల్సీ దిలీప్ జైస్వాల్‌ను సిక్కిం ఇన్‌ఛార్జ్‌గా నియమించారు.
- కేంద్ర మాజీ మంత్రి ప్రకాశ్ జవదేకర్‌ను కేరళ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా నియమించగా, బీజేపీ జాతీయ కార్య దర్శి అరవింద్ మీనన్ తమిళనాడు ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా నియమితులయ్యారు.

# మరాఠా రిజర్వేషన్లకు గ్రీన్‌సిగ్నల్

**ముంబై:** మహారాష్ట్రలో కొనసాగుతున్న మరాఠా రిజర్వేషన్ల ఉద్యమం ముగిసింది. ఎట్టకేలకు వారి సుదీర్ఘ డిమాండ్లకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. దీంతో ఉద్యమకారుడు మనోజ్ జరాంగే శనివారం ఉదయం 8 గంటలకు తన నిరసన దీక్షను విరమించారు. ప్రభుత్వ నిర్ణయంతో కార్మికులు సంబరాలు చేసుకున్నారు. మరాఠాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ మనోజ్ జరాంగే నేత త్వంలో కొంతకాలంగా ఉద్యమం కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే, వీరి డిమాండ్లను మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో ఆగ్రహించి తాడోపేడో తేల్చుకోవడానికి జరాంగే నేతృత్వంలో వేలాది మంది ముంబై దిశగా ర్యాలీ చేపట్టారు. అయినా ప్రభుత్వం నాన్చుడు ధోరణి అవలంబిస్తుండటంతో తాజాగా జరాంగే డెడ్‌లైన్ విధించారు. 'రిజర్వేషన్ల కోసం ఉద్యమం ఉద్ధృతంగా సాగుతున్నది. ర్యాలీ దాదాపు ముంబైకి సమీపంగా వచ్చింది. ఇప్పుడు ప్రభుత్వం చెప్పే మాటలు వినే పరిస్థితి లేదు. కాబట్టి ప్రభుత్వం శనివారం ఉదయం 11 గంటలలోపు అధికార ప్రకటన చేయాలి. లేకుంటే 12 గంటలకు కార్యాచరణ ప్రకటిస్తా. మా అడుగులు ముంబైలోని ఆజాద్ మైదాన్ దిశగానే పడుతాయి. ఒక్కసారి అడుగు పడిందంటే వెనక్కి తిరిగి చూసేది లేదు. మా డిమాండ్‌ను సాధించుకున్నాకే తిరిగి ఇంటికి వెళ్తాం' అని జరాంగే ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం నుంచే తిండి తినడం మానేశానని, కేవలం నీళ్లు తాగుతున్నానని తెలిపారు. తమ న్యాయబద్ధమైన డిమాండ్‌ను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని సూచించారు. వీరి డెడ్‌లైన్‌కు దిగివచ్చిన మహా సర్కార్.. డిమాండ్లను నెరవేర్చేందుకు అంగీకరించింది. దీంతో వారు దీక్షను విరమించారు.

# మున్సిపాలిటీలోపలు కుటుంబాల నుండి బట్టలు సేకరణ



మధిర జనవరి 28 ప్రజాపాలన ప్రతినిధి పట్టణంలో ప్రముఖ సామాజిక సేవకులు లంకా కొండయ్య ఈరోజు పలు కుటుంబాల నుండి వారి ఇంటికి వెళ్లి మహాత్మాగాంధీ ఉచిత పాతబట్టలు కేంద్రంనకు నిరుపేదలకు పంచి పెట్టుటకు వివిధ దాతలు నుండి పాత బట్టలు సేకరించినారు. ఈ బట్టలదానం చేసిన వారిలో కొంతమంది దాతలు.యరమల సంజీవరెడ్డి, వంకాయలపాటి నాగేశ్వరావు బుల్లెట్ నాగేశ్వరావు ఉపాధ్యాయులు వెంకట రమణ ఆజాద్ రోడ్డులో ఉన్న బూర్ల సదాశివమూర్తి, చిన్నం నర్సింహారావు ఉపాధ్యాయులు మేడేపల్లి శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు స్వర్ణకర్, పోలీస్ శాఖ నుండి పి సి సలీం, ఆర్య వైశ్య ప్రముఖులు కొనా జగదీష్ కొనా ధని, మహమ్మద్ జానీ సీనియర్ ఆర్ ఎం పి వైద్యులు మొదలగువారు వితరణ చేయగా వీటిని ఒరిస్సా నుండి మిర్చికోతకు వచ్చిన కూలీలకు అందించనున్నట్లు కొండయ్య వివరించారు.బండి మీద దాతల పిలుపు మేరకు వెళ్లి, వారు ఇచ్చిన బట్టలు తీసుకొని వచ్చి బ్యాంక్ లో స్టోర్ చేసి ఖాళీ సమయంలో వాటిని పేదలకు పంచి పెట్టనున్నట్లు కొండయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు శ్యామ్, గోపి, సాయి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# సమయం ఇవ్వండి... లేదంటే మేమే వస్తాం!

**జార్ఖండ్ సీఎం సోరెన్‌కు ఈడీ మరోసారి సమన్లు**

**రాంచీ భూకుంభకోణం కేసులో తొమ్మిదోసారి నోటీసులు**

రాంచీ: జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శనివారం మరోసారి సమన్లు పంపింది. భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణకు ఈ నెల 29న లేదంటే 31న సమయంలో ఇవ్వాలని సమన్లలో కోరింది. లేకపోతే ఏజెన్సీ వెళ్లి విచారించనున్నట్లు ఈడీ స్పష్టం చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మనీలాండరింగ్ కేసులో సోరెన్‌కు ఈడీ సమన్లు జారీ చేయడం ఇది తొమ్మిదోసారి. ఎనిమిది సమన్లలో జనవరి 6 నుంచి 20 వరకు విచారణకు రావాలని ఈడీ కోరగా.. దీంతో ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు హేమత్ సోరెన్ పిటిషన్‌ను తిరస్కరించింది. తొమ్మిదవసారి జారీ చేసిన సమన్లలో జనవరి 27 నుంచి 31 వరకు ఈడీ ముందు హాజరుకావాలని కోరింది. ఇదిలా ఉండగా, జనవరి 20న సోరెన్ నివాసానికి వెళ్లిన ఈడీ అధికారులు రాత్రి 8.30 గంటల వరకు సుదీర్ఘంగా ప్రశ్నించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన వాంగ్మూలం నమోదు చేసుకున్నారు. రాంచీలోని బజ్రా ప్రాంతంలో 7.16 ఎకరాల భూమికి సంబంధించిన భూ కుంభకోణంలో హేమంత్ సోరెన్‌ను ఈడీ విచారించనున్నది. ఈ కేసులో ఇప్పటి వరకు 14 మంది అరెస్టయ్యారు. ఇందులో 2011 బ్యాచ్‌కు చెందిన అధికారులు ఛవీ రంజన్, భాను ప్రసాద్, వ్యాపారవేత్తలు అమిత్ అగర్వాల్, బిష్ణు అగర్వాల్ ఉన్నారు. ముఖ్యమంత్రికి సైతం సమన్లు జారీ చేయగా.. ఆయన విచారణకు గైర్హాజరయ్యారు. దాంతో ఈడీ ఆయన ఇంటికి వెళ్లి విచారించింది.

# కులగణనతో బీసీలకు ఎంతో మేలు

**• ఎంపీ ఆర్. కృష్ణయ్య • బీసీ కమిషన్ సభ్యుడిగా మారేష్‌కు అవకాశంపై హర్షం**

**హైదరాబాద్,** ఏపీ బి.సి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. ఎన్. మారేష్‌కు బి.సి కమిషన్ సభ్యునిగా నియమించినందుకు ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయమై శనివారం బి.సి భవన్‌లో కుల సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ, కుల గణన కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలకు రాజ్యాంగం కల్పించిన సదుపాయాలకోసం అవసరమన్నారు. కుల గణనతో ఒక్కొక్క కులం జనాభాతో పాటు సాంఘీక, ఆర్థిక, రాజకీయ వివరాలు సేకరించి, వారి కులాలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు లభిస్తాయన్నారు.

జనాభా ప్రకారం కులాల కార్పొరేషన్లకు, ఫెడరేషన్లకు బడ్జెట్ కేటా యించి, వారి ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకొనే అవకాశం ఉంటుందన్నారు. బి.సి కులాల మధ్య ఉన్న వ్యత్యాసాలను తొలగించడంతో పాటు గ్రూపులుగా వర్గీకరించడానికి కులాల వారి జనాభా లెక్కలు ఉపయో గపడతాయన్నారు.

### నమ్మకం నిలబెడతా: మారేష్

డా.మారేష్ మాట్లాడుతూ, నాపై నమ్మకం ఉంచి ఈ పదవికి ఎంపిక చేసినందుకు ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియచేశారు. బి.సి కమిషన్ యొక్క ఔనత్యం పెంచేలా కమిషన్ పరిధి దాటకుండా బి.సి.ల రిజర్వేషన్‌లు, బి.సి.ల జీవన స్థితిగతులపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదిక ఇస్తానని ఆయన పేర్కొన్నారు.

# యుద్ధఖైదీల విమానం కూల్చివేత నేరం : పుతిన్



**మాస్కో:** యుద్ధ ఖైదీలను తరలిస్తున్న తమ సైనిక రవాణా విమానాన్ని ఉక్రెయిన్ బలగాలే కూల్చేశాయని, ఈ చర్య తీవ్ర నేరపూరితమని రష్యా అధ్యక్షుడు పుతిన్ అన్నారు. వారు పొరపాటున కూల్చేశారా? లేక ఉద్దేశపూరితంగా చేశారా? అన్నది నాకు తెలీదు. ఏదేమైనా వారి బలగాల చేతిలో ఆ విమానం కూలింది. జరిగిన ఘటన ముమ్మాటికీ నేరమే అని విమానం కూల్చివేత అనంతరం తొలిసారి టీవీ ప్రసంగంలో పుతిన్ ఆరోపించారు. గతవారం రష్యా సైనిక విమానం ఉక్రె యిన్ సరిహద్దులో కూలింది. ఈ దుర్ఘటనలో 74 మంది దుర్మరణం పాలయ్యారు. వారిలో 65 మంది ఉక్రెయిన్ యుద్ధ ఖైదీలు. ఆరుగురు విమాన సిబ్బంది. ముగ్గురు సహా యకులు ఉన్నారు. ఉక్రెయిన్ సమీపంలోని బెల్గోరాడ్‌లో ఈ దుర్ఘటన చోటుచేసుకుందని రష్యా రక్షణ మంత్రిత్వశాఖ పేర్కొంది. యుద్ధ ఖైదీలతో వస్తున్న విమానం గురించి ఉక్రెయిన్‌కు ముందుగా సమాచారం ఇచ్చామని రష్యా చెబుతుండగా, ఉక్రెయిన్ మాత్రం తోసిపుచ్చింది. యుద్ధ ఖైదీల భద్రత రష్యాదేనని, వారిని తరలించే సమయంలో బెల్గోరాడ్ గగనతలంలో దాడులకు దిగొద్దని మాస్కో తమను కోరలేదని తెలిపింది.

# జవహర్ నగర్ లో గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్య

జవహర్ నగర్ (ప్రజాపాలన ప్రతినిధి) : ఓ గుర్తు తెలియని వ్యక్తిని దుండగులు దారుణంగా కాల్చి చంపేసిన ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి వికలాంగుల కాలనీ లో వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే ఆదివారం ఉదయం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వికలాంగుల కాలనీ డబుల్ బెడ్రూమ్ ఇళ్ళ దగ్గర నుండి కౌకూర్ కి వెళ్ళే దారిలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహన్ని గమనించిన స్థానికులు జవహర్ నగర్ పోలీసులకి తెలియజేసారు. జవహర్ నగర్ పోలీసులతో పాటు కుషాయిగూడ ఏసిపి రవీందర్, క్లూస్ టీం మరియు డాగ్ స్క్వాడ్ బృందాలతో రంగంలోకి దిగి ఘటన స్థలాన్ని పరిశలించారు. ఈ ఘటన పై ఎసిపి రవీందర్ మాట్లాడుతు ప్రైమరీ ఇన్వెస్టిగేషన్ వివరాల ప్రకారం ఘటన శనివారం రాత్రి జరిగి ఉంటుందని, బాధిత వ్యక్తి వయసు సుమారు 30 ఉండవచ్చునని, ఎక్కడో హత్య చేసి వికలాంగుల కాలనీ వెనుక నుండి కౌకూరు వెళ్లే మార్గం నిర్మానుష ప్రదేశం పైగా అటవీ ప్రాంతం కావడంతో బ్లూ కలర్ షీట్ తో మృతదేహానికి చుట్టి పెట్రోల్ పోసి కాల్చేసి వెళ్లిపోయారని అన్నారు. మృతదేహం పూర్తిగా కాలిపోవడంతో బాధితుడిని గుర్తించలేని స్థితిలో ఉందని బహుశా బాధితుడు బాలాజీ నగర్ ప్రాంతానికి చెంది ఉండవచ్చునేమో అనే అనుమానం ఉందని అన్నారు. స్పెషల్ బృందాలతో పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని అన్ని కోణాల్లో ఇన్వెస్టిగేషన్ కొనసాగుతుందని తెలుపుతూ ఎవరైన తప్పిపోయి ఉంటే వారి కుటుంబీకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.











కావలెను

స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.

నెలకు రూ.15,000/- జీతం,

ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.

ఆసక్తి గలవారు మీ వివరాలని

ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.

7660027683, 91549 58315














# ప్రపంచంలో అతిపెద్ద క్రూయిజ్ షిప్ యాత్ర షురూ

**న్యూయార్క్:** ప్రపంచంలో అతిపెద్ద విహారనౌక 'ఐకాన్ ఆఫ్ ది సీస్'తన తొలి ప్రయాణాన్ని ప్రారంభించింది. రాయల్ కరేబియన్ ఇంటర్నేషనల్ సంస్థ తయారు చేసిన ఈ నౌక ప్రపంచంలోని విహారనౌకల్లో అతిపెద్దది. అమెరికాలోని మియామీ నుంచిశనివారంనాడు తన ప్రయాణాన్ని ప్రారంభించింది. 20 డెక్‌లతో 8వేలమందిసామర్థ్యమున్న ఈ నౌక చూడముచ్చటగా ఉంది. అయితే, ద్రవరూప సహజవాయువును ఇంధనంగా వాడటంపై పర్యావరణవేత్తలనుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది. సంప్రదాయంగా నౌకల్లో వాడే మెరైన్ ఫ్యూయల్‌కు బదులుగా ఎల్ఎన్‌జీ వాడుతున్నారు. ఎల్ఎన్‌జీ వాడకం వల్ల మిథేన్ ఎక్కువగా విడుదల అవుతుందని, దీనివల్లపర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని, సముద్రజలాల్లో జీవవైవిధ్యాన్ని దెబ్బతీస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తప్పుడు మార్గంలో వెళ్లే చర్యగా ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆన్ క్లీన్ ట్రాన్స్‌పోర్టేషన్ (ఐసీసీటీ) డైరక్టర్ ఆఫ్ మెరైన్ ప్రోగ్రామ్ బ్రయాన్ కోమర్ పేర్కొన్నారు. మెరైన్ గ్యాస్ ఆయిల్ విడుదల చేసే కర్బన ఉద్గారాలకన్నా 120 శాతం అధికంగా ఎల్ఎన్‌జీ వాడకం వల్ల విడుదలవుతుందని ఆయన హెచ్చరించారు.

## గురు శిష్యుల బంధం ఎంతో గొప్పది: రిటైర్డ్ ఎస్ఈ



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి : గురు శిష్యుల బాధ్యత బంధం ఎంతో గొప్పదని రిటైర్డ్ ఎస్ ఈ తెలుగు పండిత్ చెప్పారు. బషీరాబాద్. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్లో జరిగిన 1984- 85 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్నదని పుస్తకాలు లభ్యమవుతున్నాయని సాఫ్ట్ వేర్ రంగాన్ని వినియోగించుకోవాలని అన్నారు. తెలుగులో ఎన్నో కథలు గొప్పగా ఉంటాయని పాండవుల కౌరవుల కథ గురించి వివరించారు. అదేవిధంగా కృష్ణుడు గురువుగా అతని శిష్యుని గురించి వివరించారు. అదేవిధంగా విద్యార్థులు అందరూ కలిసి మెలిసి ఉండాలని తెలియని విషయాలను తెలుసుకుని పుస్తకాల అధ్యయనం ద్వారా తెలియని విషయాలు తెలుస్తాయని ఆయన తెలిపారు. మాజీ ఎంఈఓ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ధైర్యంగా పాజిటివ్ థింకింగ్ ఆలోచనలతో మనిషి ఆరోగ్యంగా ఉంటారని అదే విధంగా వ్యామోహం చేయడం ద్వారా కూడా ఆరోగ్యంగా ఉంటారని పర్యటక రంగంలో వివిధ దేవాలయాలకు వివిధ ప్రాంతాలను సందర్శించడం ద్వారా కూడా మంచి ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు. ఆత్మవిశ్వాసంతో ధైర్యంతో జీవించాలని ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని హార్మోన్లు విడుదల అవుతాయని తెలిపారు. సాంఘిక శాస్త్రం మాజీ ఉపాధ్యాయులు హనుమంతు రెడ్డి మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు చదివి పైకి రావాలని ఆయన అన్నారు. 1984లో బషీరాబాద్ హై స్కూల్ నేను ఉపాధ్యాయ ఉద్యోగం చేయుటకు వచ్చానని అనేకమంది విద్యార్థులకు విద్య బోధన చేసినట్లు ఆయన తెలిపారు. చిన్న వయసులో ఉపాధ్యాయ వృత్తి ఉద్యోగం వచ్చిందని ఆ ఉద్యోగం ద్వారా విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దానికి కృషి చేశానని ఆయన అన్నారు. కులకచెర్ల నుండి బషీరాబాద్ ప్రాంతానికి బదిలీపై వచ్చి ఇక్కడ ఉద్యోగ విధులు నిర్వహించా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 1984 85 ఎస్ఎస్ సి బ్యాచ్ విద్యార్థులు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ నాగేంద్రయ్య, ఉపాధ్యాయులు నర్సింలు, వేదాంత చారి, కృష్ణ ఎండి ఖదీర్, మాణిక్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు అండగా ఉన్నది వైసీపీ ప్రభుత్వమే..

**జగన్ గెలుపు కోసం అందరూ పనిచేయాలి.. లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ మనోహర్ రెడ్డి..**



మచిలీపట్నం, జనవరి 28, ప్రజాపాలన : ఆదివారం ఉదయం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో జరిగిన వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ ఆత్మీయ సమావేశంలో వైఎన్ఆర్సిపి మాజీ మంత్రి ఎమ్మెల్యే వెంకట్రామయ్య (నాని), జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ సభాధ్యక్షుతన జరిగిన ఈ సమావేశంలో మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, జగన్ గెలుపు కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని న్యాయవాదులకు అండగా ఉన్నది వైసిపి ప్రభుత్వమే అని, చంద్రబాబు ఏ విధమైన సంక్షేమ పథకాలు పెట్టినా వాటిని అడ్డుకోవడానికి కోర్టులో పిటిషన్ వేసేవారు. వాటన్నిటినీ అడ్డుకొని జగన్ ప్రభుత్వం అభివృద్ధి పనులు నడవడానికి సహాయపడిన ప్రతి ఒక్క న్యాయవాదికి ధన్యవాదాలు తెలుపుతూ ,అలానే జగనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఎందుకు కావాలని నినాదంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని జగన్ చేసినటువంటి సంక్షేమాలు అందరికీ తెలియజేయాలని అన్నారు. అవగాహన లేకుండా టీడీపీ లీగల్వా సెల్ వాళ్ళు లాండ్ల టైటిల్ యాక్ట్ గురించి మాట్లాడుతున్నారు జగన్ తీసుకుని వచ్చిన ఏ పథకం అయిన ప్రజలకు మంచి చేయడానికే తప్ప అన్యాయం చేసేవిధంగా జగన్ ఎలాంటి పథకాలు తేసుకురారు అని జగన్ ఇస్తున్న సంక్షేమాలు ప్రతి ఒక్క లబ్ధి దారులకి అందుతున్నాయి అని, జగన్ ఎక్కడ గెలుస్తారో అని తెలుగు దేశం, జమసేన నాయకులు భయపడుతున్నారు అని ఎన్ని పార్టీలు కలిసి వచ్చిన జగనే మళ్లీ ఏపీ కి సీఎం అవుతారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో మేయర్ది ,ప్యూటీ మేయర్ , న్యాయవాదులు పాల్గొన్నారు.

## బీసీలకు వెన్నెముక తెలుగుదేశం పార్టీ




అవనిగడ్డ ప్రజా పాలన ప్రతినిధి ( మోపిదేవి) మండల పరిధిలోని వార్పు కాలనీలో ఏర్పాటుచేసిన జయహో బిసి సమావేశానికి నడకుదిటి జనార్దన్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణవు మాట్లాడుతూ బీసీలకు సముసిత స్థానాన్ని కల్పించింది ఎన్టీ రామారావు అన్నారు. చట్టసభలో బీసీలను కూర్చోబెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీదేనన్నారు. ఎన్టీ రామారావు 24% రిజర్వేషన్ చేస్తే, దాన్ని చంద్రబాబు నాయుడు 34%గా వ ర్తింపు చేశారు అన్నారు. దానిని జగన్ మోహన్ రెడ్డి 24% గా చేశారని, ప్రజా ప్రతినిధులుగా 1600 మందికి పైగా తగ్గిపోతున్నారు. బీసీలపై కపటి ప్రేమ చూపిస్తున్నారన్నారు. కృష్ణాజిల్లాలో నడుకుదుటి నరసింహారావు, కొల్లు రవీంద్ర, ప్రభాకర్ రావు, బొర్రా వెంకటస్వామి, కెపి రెడ్డియ్య, కాగిత వెంకట్రావు వంటి వారిని సప్త సభలకు పంపిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. టిడిపి హయాంలో స్త్రీలకు సమానంగా ఆస్తి హక్కుకల్పించారన్నారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవారికి పెత్తందారులకు జరిగే యుద్ధం ఎన్నికలను పేర్కొన్నారన్నారు. ఇటీవల మోపిదేవి జరిగిన సంఘటన వైయస్సార్సీపిదళితులపై దొంగతనం కేసు అంట కట్టారు అన్నారు. ఇది ముమ్మాటికీ దళితులపై ద్రోహంకాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బలిమెల మల్లికార్జున రావు, ఎంపీపీ రావి దుర్గా వాణి, మాజీ ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రావి రత్నగిరి, బీసీ, ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు. బీసీలు పెద్ద సంఖ్య లో హాజరయ్యారు.

## పాఠశాలలోని సమస్యలు మూడు నెలల్లో పరిష్కారం

**ప్రజలకు ప్రభుత్వ బడులపై నమ్మకం కల్గించవలసింది ఉపాధ్యాయులే**

**బాల కార్మికులను గుర్తించి యాజమానుల పై కేసులు పెట్టాండి**

**ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు**

**బెటర్ ఎడ్యుకేషన్ వచ్చేటట్టు యాక్షన్ ప్లాన్ తయారు చేస్తాం**

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**




ప్రజాపాలన, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 28.: మంచిర్యాల నియోజకవర్గంలో ని పాఠశాలలో ఉన్న సమస్యలు మూడు నెలల్లో పరిష్కారం చేస్తాం అని, ప్రజలకు ప్రభుత్వ బడులపై నమ్మకం కల్గించవలసిన బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రెంసాగర్ రావు తెలిపారు. ఆదివారం నియోజకవర్గంలో ని ప్రాథమిక , ప్రాథమికోన్నత పాఠశాలలో ఉన్నత ఉన్న సమస్యలు పై ప్రధానోపాధ్యాయులతో సమిక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ రాహుల్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యా శాఖ అధికారి యాదయ్య లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో వివిధ రంగాల్లో పని చేస్తున్న బాల కార్మికులను గుర్తించి వారిని పనిలో చెర్చుకున్న యాజమానుల పై కేసులు పెట్టాలనిఅధికారులకు ఆదేశించారు. విద్య, వైద్య రంగాలు పూర్తిగా ప్రభుత్వ రంగ సంస్థలు గా ఉంటేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో రెండు రకాల సమస్యలు ఉన్నాయని, అందులో అత్యవసరం గా ఉన్న వాటిని త్వరలో పరిష్కారం చేస్తాం అని తెలిపారు.

**పక్షం రోజుల కోణాలు రివ్యూ మీటింగ్.: కలెక్టర్**

పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించడం కోసం ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూ మీటింగ్ లు పెట్టుకుని విద్యా వ్యవస్థను అప్రమత్తం చేస్తామని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలలో అందించే ఉపాధ్యాయుల కంటే వందల రెట్లు ప్రభుత్వ ఉపాధ్యాయులు విజ్ఞానం కలిగి ఉన్నారని అన్నారు. జిల్లాలోని విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు రావాలని, జీరో డ్రాప్ ఔట్ నమోదు చేసుకొని, ఉత్తీర్ణత శాతాన్ని పెంచుకోవాలని సూచించారు. సమస్యలను ఒకటి తర్వాత ఒకటిగా పరిష్కరించుకుంటూ జటిలమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విధానంపై ఎప్పుడు సమావేశాలు ఏర్పాటు చేసిన జిల్లాకు సంబంధించిన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రధానోపాధ్యాయులు వారి వారి పాఠశాలలో నెలకొన్న సమస్యలను సమీక్ష సమావేశంలో ప్రస్తావించారు. వాటిని పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో ని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జగన్ పై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లింది

**కొండేపి శాసనసభ్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి**

**రాజకీయంగా ఎదుర్కోలేక ఎమ్మెల్యే ఏలూరి పై కుట్ర.**

**కొండేపి శాసనసభ్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి**

**బలమైన నేతగా ఉన్న ఏలూరిపై దుష్ప్రచారం**

**అభ్యర్థులు లేక గెలవలేమనే భావనలో వైసిపి**

**అధికారం అడ్డం పెట్టుకొని సంస్థలపై దాడులు**

**జగన్ ప్రభుత్వం పుట్టుకే విధ్వంసం**

**పర్చూరులో సాంబశివరావు విజయం ఖాయం**

**ఆయన గెలుపును ఆపడం ఎవరికీ సాధ్యం కాదు**

**దొంగ ఓట్ల పేరుతో అక్రమాల కు తెరలేపిన వైసిపి**

**అర్హుల ఓట్ల తొలగింపు కుట్ర లను తిప్పి కొట్టిన ఏలూరి**

**నోవా అగ్రి గ్రూప్స్ పై బురద జల్లేందుకు కుట్ర**

**అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న జగన్**



పర్చూరు, జనవరి 28, ప్రజా పాలన : బలమైన నేతగా ఉన్న తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్ల మెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుని రాజ కీయంగా ఎదుర్కోలేక, ఆయన పై బురద చల్లేందుకు, వైసిపి ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతుం దని, కొండేపి శాసనసభ్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆరోపించారు. పర్చూ రు నియోజకవర్గంలో గెలవ లేమనే భయంతో, ఏదో ఒక రకంగా ఎమ్మెల్యే ఏలూరి సాం బశివరావు ప్రతిష్టను దిగజార్చా లనే కుట్రతో, దిగజారుడు రాజ కీయానికి ప్రభుత్వ పెద్దలు తెర లేపారని మండిపడ్డారు. రాజకీ యంగా ఏలూరిని ఎదుర్కొనే అభ్యర్థి దొరక్కపోవడం, ఏలూ రిపై నిలబడే దమ్ము ధైర్యం ఉ న్న నాయకుడు లేకపోవడం వైసీపీకి శాపంగా మారిందన్నా రు. దీంతో తాడేపల్లి పెద్దలు ఏలూరిని ఇబ్బందులకు గురి చేయాలనే లక్ష్యంతో, అధికార దర్పాన్ని వినియో గించి కుట్రల కు తెర తీసారని మండిపడ్డా రు. 15 ఏళ్ల క్రితం ఎమ్మెల్యే ఏ లూరి నోవా అగ్రి గ్రూప్ సంస్థను స్థాపించారని, రాజకీయ రంగ ప్రవేశం చేసినతర్వాత, ఆ సంస్థ నుంచిబయటికి వచ్చారని తెలి పారు. పబ్లిక్ లిమిటెడ్ సంస్థగా పలువురు డైరెక్టర్ల ఆధీనంలో నోవా నడుస్తుందన్నారు. ఆ కంపెనీలో లోటుపాట్లు ఉంటే, గత నాలుగున్నర సంవత్సరాలుగా,అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. అక్రమ మార్గంలో గెలవాలనే తలంపుతో, ప్రతిపక్ష పార్టీ ల ఓట్లు తొలగిస్తున్న వైసీపీ ప్రభుత్వంపై, ఎమ్మెల్యే ఏలూరి పోరాటం సాగించారని, ఆ కక్ష తోనే కుట్రలు చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ పుటకే విధ్వంసంతో ప్రారంభమైందని, అలాంటి ప్రభుత్వం నీతి, నిజాయితీ గా ప్రజా సేవ చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరిపై, ఇలాంటి ప్రచారం చేయడం తగదన్నారు. నోవా గ్రూప్ సంస్థ ఐ పీ ఓ (తొలి పబ్లిక్ ఆఫర్)లో అడుగుపెట్టిందనే కక్షతో, అధికారం అడ్డం పెట్టుకొని, దాడుల పేరుతో ప్రతిష్టను దిగజార్చాలని, చూస్తున్నారన్నారు. ఎన్ని కుట్రలు చేసినా ఎమ్మెల్యే ఏలూరి గెలుపు ని, టిడిపి విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని పేర్కొన్నారు. జగన్ రెడ్డి కుట్రలు ప్రజలందరికీ తెలుసునని,ఎమ్మెల్యే ఏలూరి అంటే ప్రజల్లో ఒక విశ్వాసం ఉందన్నారు. సీఎం కార్యాలయం తాడేపల్లి నుంచి, ఎమ్మెల్యే ఏలూరిపై కుట్రలకు డైరెక్షన్ చేస్తున్నారని, అవి పర్చూరులో సాగవన్నారు. గతంలో సైతం హెరిటేజ్ సంస్థల పై బురద చల్లిన ప్రభుత్వ పెద్ద లు, తాజాగా ఎమ్మెల్యే ఏలూరి స్థాపించిన సంస్థలపై, బురద చల్లుతున్నారని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, రాజకీయంగా ఎదుర్కోలేక అనేకమందిపై ఆర్థి క మూలాలపై దెబ్బ కొట్టారని, దీనికి వైసిపి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదన్నా రు.ఇప్పటికైనా వైసీపీ పెద్దలు, ఎమ్మెల్యే ఏలూరిపై చీప్ పాలి టిక్స్ మానుకొని, ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడాలన్నారు. రా నున్న ఎన్నికల్లో పర్చూరు నుం చి, వైసిపి అంతిమయాత్ర ప్రారంభమవుతుందని హెచ్చరించారు. పర్చూరు ప్రజల్లో ఎమ్మె ల్యే ఏలూరిపై ఉన్న నమ్మకం, ప్రేమ,ఆప్యాయతలు,చెరిపేసేందుకు చేస్తున్న కుట్రలు ఎన్నిక ల్లో పటాపంచలవుతాయన్నా రు.




# ఈ ఆటో బటన్ నొక్కితే స్కూటర్‌గా మారుతుంది



**న్యూఢిల్లీ :** చాలా హాలీవుడ్ సినిమాల్లో బటన్ నొక్కగానే రూపం మారిపోయే వాహనాలు చూసే ఉంటారు. డార్క్‌నైట్ అనే సినిమాలో క్రిస్టోఫర్ నోలన్ బాట్ మాన్ పాత్రలో కారు నడుపుతుం టారు. హీరోను విలన్ల గ్యాంగ్ వెండా డుతుంది. కొంతదూరం వెళ్లాకా హీరో తన వాహనంలో ఏవో బటన్ నొక్కుతా రు అంతే.. ఆ మెంటనే కారు కాస్తా బైక్‌గా మారిపోతుంది... ఇదే సీన్ వాస్తవంగా మన కళ్ల ముందుకు వస్తే.. నమ్మడం లేదా.. అయితే హీరోమోటా ్కార్ప్ తాజాగా మార్కెట్‌లో విడుదల చేసిన వాహనాన్ని చూస్తే నమ్మితీరా ల్సిందే..

టూ వీలర్ వాహనాలను తయారు చేసే హీరో మోటోకార్ప్ సంస్థకు చెందిన స్టార్టప్ సర్జ్ సంస్థ ఇలాంటి వాహనాన్ని రూపొందించింది. ఇటీవల జరిగిన హీరో వరల్డ్ ఈవెంట్‌లో ఈ వినూత్న వాహనాన్ని ప్రదర్శిం చారు. విద్యుత్ స్కూటర్‌ను క్షణాల్లోనే ఆటో రిక్షాగా మార్చు కో వచ్చు. సర్జ్ 32 పేరుతో ఈ వాహనాన్ని ఆవిష్కరించారు. స్వయం ఉపాధి పొందేవారి కోసం ప్రత్యేకంగా దీన్ని రూపొందించినట్లు కంపెనీ తెలిపింది. ఇది టూ-ఇన్-వన్ ఎలక్ట్రిక్ వెహికల్. అవసరాలకు అనుగుణంగా కావాల్సిన విధంగా మార్చుకోవచ్చు. వ్యాపార అవసరాల కోసం త్రీ వీలర్‌గా వినియోగించుకోవచ్చు. వ్యక్తిగత అవసరాల కోసం 2 వీలర్‌గా ఉపయోగించుకోవచ్చు. మూడు నిముషాల్లోనే ఈ వాహనాన్ని మీకు కావాల్సిన విధంగా మార్చుకోవచ్చు. సాధారణ త్రీ వీలర్ మారిగానే ఈ ఆటో రిక్షాలోనూ విండ్ స్క్రీన్, హెడ్ ల్యాంప్, టర్న్ ఇండి కేటర్లు, విండ్‌స్క్రీన్ వైపర్లు ఉన్నాయి. ఆటో డోర్లు మాత్రం లేవు. జిప్‌తో కూడిన సాఫ్ట్‌డో ర్‌లను అందిం చే అవకా శం ఉంది. ఈ కొత్త తరహా వాహ నంలో త్రీ వీలర్, టూ వీలర్ కు వేర్వేరు సామ ర్థ్యాలు నిర్ణయించారు. త్రీ వీలర్‌లో 10 కిలో వాట్ ఇంజిన్ అమర్చారు. 11కిలోవాట్ అవర్ బ్యాటరీని ఇచ్చారు. స్కూటర్‌లో 3కిలోవాట్ ఇంజిన్ ఉంటుంది. 3.5 కిలో వా ట్ అవర్ బ్యాట రీ ఇచ్చారు. త్రీ వీలర్ టాప్ స్పీడ్ గంటకు 50 కి.మీ. 500 కిలోల బరువు మోసుకెళ్లగలదు. టూ వీలర్ గంటకు 60 కిలోమీటర్ల స్పీడ్‌తో ప్రయాణిస్తుంది. దీని ధరను కంపెనీ ఇంకా వెల్లడించలేదు.

# సెజ్‌ల్లో సంస్కరణలు




**న్యూఢిల్లీ :** దేశంలో ఏర్పాటైన స్పెషల్ ఎకనామిక్ జోన్స్ (ఎస్ఈజడ్-సెజ్)లో సంస్కరణలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఎగుమతి మార్కెట్లలో వస్తువుల పోటీతత్వాన్ని ప్ర భావితం చేయకుండా దేశీయ టారిఫ్ ఏరియా (డీటీఏ), సెజ్ జోన్‌ల మధ్య వస్తువుల తరలింపు సాఫీగా సాగేలా ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) డొమైన్‌లో సంస్కరణలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోందని కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ బర్త్వాల్ శనివారం నాడు చెప్పారు. కరోనా సమయంలో వర్క్‌ఫ్రమ్ హోం చేపట్టినందున చాలా సెజ్‌ల్లో ఉన్న కార్యాలయాలను ఖాళీ చేశారు. ఇది సెజ్‌లను సెజ్, డిటిఏ స్పేస్‌లుగా విభజించడానికి దారితీసందని ఆయన చెప్పారు. ప్రస్తుతం స్కేల్ ఎకనామీలు చాలా ముఖ్యమైనవిగా మారాయి. సెజ్‌లో సంస్కరణలు జరుగుతున్నాయని, దీని ద్వారా సెజ్ నుంచి దేశీయ టారిఫ్ ఏరియాకి వస్తువుల తరలింపు, వైస్ వర్సా ఉత్పత్తి, చేసిన రెండరింగ్ వస్తువులు తక్కువ పోటీతత్వం పొందుతాయని భారత్ ఛాంబార్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన ఒక సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు. గ్లోబల్ వాల్యూ చైన్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం విదేశీ వాణిజ్య విధానం (ఎఫ్‌టీపీ)ని రూపొందించబడిందని ఆయన తెలిపారు. విదేశీ వాణిజ్య విధానాన్ని ఎగుమతిదా రుల గ్లోబల్ వాల్యూ చైన్‌ను అందిపుచ్చుకునేందుకు అనువుగా రూపొందించినట్లు తెలిపారు. గతంలో రక్షణ కోరిన ఇండస్ట్రీ ప్రస్తుతం గ్లోబల్ వాల్యూ చైన్‌తో ఏకీకృతం కావాలని, పోటీ ప్రయోజనం ఎక్కడ ఉందో పరిశీలించాలని ఆయన సూచించారు. అప్పుడే 2030 నాటికి 2 లక్షల కోట్ల డాలర్ల ఎగుమతులు సాధ్యమవుతుందన్నారు. వాణిజ్య ఎగుమతుల ద్వారా లక్ష కోట్ల డాలర్లు, సర్వీస్‌ల ఎగుమతి ద్వారా మరో లక్ష కోట్ల డాలర్ల సాధించాలని ఆయన చెప్పారు. సర్వీస్ సెక్టర్ వృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకో వాలని ఆయన కోరారు. వృద్ధిలో విదేశీ వాణిజ్యం ప్రధానమైనదని చెప్పారు. విదేశీ వాణిజ్యం, పారిశ్రామిక విధానాలు నేడు కలిసిపోయాయని చెప్పారు. భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల పట్ల ఆసక్తి చూపిస్తున్న దేశాల సంఖ్య పెరుగుతుందన్నారు. దీని వల్ల మన దేశం నుంచి ఎగుమతులు పెరుగుతాయని, అదే సమయంలో మన దేశానికి అవసరమైన దిగుమతులు వస్తాయన్నారు.

# 744 కోట్లు సేకరించిన స్పైస్‌జెట్




**న్యూఢిల్లీ :** ఆర్థికంగా ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొనేం దుకు స్పైస్ జెట్ ఇన్వెస్టర్ల నుంచి 744 కోట్లు నిధులను సమీకరించింది. కంపెనీ ఇన్వెస్టర్లకు సెక్యూరిటీలు జారీ చేయడం ద్వారా ఈ పెట్టుబడులను సమీకరించింది. కొత్తగా 2,250 కోట్ల పెట్టుబడులు సేకరంచాలన్న బోర్డు నిర్ణయంలో భాగంగానే వీటిని సమీకరించినట్లు స్పైస్ జెట్ తెలిపింది. 54 మంది సబ్‌స్క్రైబర్లకు ప్రిఫిరెన్షియల్ ప్రాతిపదికన 5.55 కోట్ల ఈక్విటీ షేర్ల కేటాయింపు చేసేందుకు ఎయిర్‌లైన్స్ బోర్డు జనవరి 25న ఆమోదం తెలిపింది. ఈ నిధులు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న స్పైస్ జెట్ పరిస్థితిని మెరుగుపరుస్తుంద ని భావిస్తున్నారు. పెట్టుబడి సమీకరణకు స్పైస్ జెట్ 744 కోట్ల విలువైన షేర్లు, వారెంట్స్‌ను జారీ చేసింది. దీంతో పాటు ఎరా ఇండియా ఆపర్చునిటీస్ ఫండ్ లిమిటెడ్, సిల్వర్ స్టైలిన్ లిమిటెడ్‌కు 9.33 కోట్ల వారంట్స్‌ను జారీ చేసేందుకు ఆమోదించింది. స్పైస్‌జెట్ మరింతగా వృద్ధి చెందేందుకు ఈ నిధులు, భాగస్వామ్యాలు ఉపకరిస్తాయని సంస్థ తెలిపింది.

# యాప్‌లోనే బడ్జెట్ పేపర్స్

**న్యూఢిల్లీ :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతా రామన్ ఈ సారి కూడా పేపర్‌లెస్ బడ్జెట్‌ను ప్రవేశపెట్ట నున్నారు. బడ్జెట్ పత్రాలన్నీ యాప్‌లోనే లభించనున్నాయి. ఆర్థిక మంత్రి ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెడుతున్న విషయం తెల్సిందే. మేక్ ఇన్ ఇండియా స్ఫూర్తితో తయారు చేసిన ట్యాబ్ ద్వారా ఆమె



బడ్జెట్‌ను చదవనున్నారు. పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగం సందర్భంగా అందులోని సమాచారం సామాన్యులకు కూడా అందుబాటులో ఉండేందుకు యూనియన్ బడ్జెట్ అనే వెబ్‌సైట్‌తో పాటు, యాప్‌కు కూడా కేంద్రం తీసుకు వచ్చింది. ఈ యాప్ ద్వారా బడ్జెట్ ప్రతులను చూడవ చ్చు. ఆర్థిక మంత్రి పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపె ట్టిన తరువాత యాప్‌లో బడ్జెట్ పీడీఎఫ్ ప్రతులు విడుదల చేస్తారు. వీటితో పాటు మంత్రి పూర్తి బడ్జెట్ ప్రసంగం, డిమాండ్ ఫర్ గ్రాంట్స్, ఫైనాన్స్ బిల్లులు, కేటాయింపులు సహా మొత్తం బడ్జెట్‌కు సంబంధించిన డాక్యుమెంట్లను ఈ యాప్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవ చ్చు. ఈ యాప్‌లో బడ్జెట్ హైలైట్స్ పేరుతో సెక్షన్ ఉంటుం ది. ఇందులో మంత్రి బడ్జెట్ ప్రసంగం సందర్భంగా అందులోని ప్రధాన అంశాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తుంటారు. మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టడం పూర్తయిన తరువాత ప్రసంగానికి సంబంధించిన పూర్తి డాక్యుమెం ట్లు కూడా ఇందులో అందుబాటులో ఉంటాయి. డిజిటల్ ఇండియా స్ఫూర్తితో ఆర్థిక వ్యవహారాల శాఖ (డీఈఏ) సూచనలతో నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) డబ్జెట్ యాప్‌ను డిజైన్ చేసింది. ఆరోగ్య సేతు, ఈకోర్ట్ సర్వీసెస్, మై గవర్నమెంట్ వంటి యాప్‌లను ఎన్ఐసీ డిజైన్ చేసింది. ఆండ్రాయిడ్ ఐఓఎస్‌లకు అనుగుణంగా ఈ యాప్‌ను తీసుకు వచ్చారు. దీన్ని ప్లేస్టోర్, యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవ చ్చు. ఇంగ్లీష్, హిందీ భాషల్లో అందుబాటులో ఉంటుంది. యాప్‌ను డౌన్‌లోడ్ చేసే ముందు అది ఎన్ఐసీ రూపొందించిన యాప్ అవునా కాదా తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

# బడ్జెట్ వైపు చూస్తున్న ఈవీ ఇండస్ట్రీ

**న్యూఢిల్లీ :** దేశంలో విద్యుత్ వాహనాల పరిశ్రమ శరవేగంగా వృద్ధి చెందుతోంది. దేశంలో ఇంకా ఈ పరిశ్రమ ప్రారంభ దశలోనే ఉంది. ఇది మరింతగా వృద్ధి చెందాలంటే ప్రభుత్వ చేయూత అవసరమని పరిశ్రమ భావిస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కూడా ఫేమ్ సబ్సిడీ కొనసాగుతుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నా యి. ఈవీ బ్యాటరీలపై జీఎస్‌టీని మరింత తగ్గించాలని ఈవీ కంపెనీలు, సంస్థలు కోరుతు న్నాయి. వాహనం ధరలో ఎక్కువగా బ్యాటరీనే ఉంటోంది. దీని ధర తగ్గితే విద్యుత్ వాహనాల ధరలు కూడా తగ్గి మరింత ఎక్కువగా అమ్మకాలు జరుగుతాయని పరిశ్రమ వర్గాలు ప్రభుత్వానికి విన్నవించాయి. ఈ బడ్జెట్‌లో దీనిపై నిర్ణయం వెలువడుతుందని భావిస్తున్నారు. దీంతో పాటు ట్యాక్స్ క్రెడిట్స్, సబ్సిడీలు, తక్కువ వడ్డీ రేటుకు రుణాలు వంటివి కూడా బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి ప్రకటించాలని కోరుతున్నారు. విద్యుత్ వాహనా ల కొనుగోలుదారులకు ఇతర వాహనాల రుణాల కు వసూలు చేస్తున్న వడ్డీ రేట్ల కంటే తక్కువకు ఇవ్వాలని పరిశ్రమ కోరుతోంది.

ఫేమ్ సబ్సిడీని కాలపరిమితిని పొడిగించాలని గోడావరి ఎలక్ట్రిక్ మోటార్స్ సీఈఓ హైదర్ ఖాన్ కోరారు. ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగానికి ప్రభుత్వ ప్రోత్సాహం మరింత పెరగాలని ఆయన కోరారు. విద్యుత్ వాహనాలకు అవసరమైన మౌలిక సదుపాయల కల్పనకు కూడా రాయితీలు ఇవ్వాలన్నారు. ఈ చర్యల మూలంగా పరిశ్రమ వృద్ధి చెందడంతో పాటు, వాహన కొనుగోలుదా రులకు ప్రయోజనం కలుగుతుందని, పరిశ్రమ వృద్ధి చెందితే ఉపాధ అవకాశాలు కూడా పెరుగుతాయని హైదర్ ఖాన్ అభిప్రాయ పడ్డారు. విద్యుత్ వాహన రంగానికి ప్రభుత్వం రుణాలను మరింత అందుబాటులోకి తీసుకు రావాలని జిప్ ఎలక్ట్రిక్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ ఆకాశ్ గుప్తా కోరారు. ఈవీ సంబంధిత డెలివరీ సర్వీసెస్‌పై జీఎస్‌టీని 18 నుంచి 5 శాతానికి, ఈవీ వాహనాల కొనుగోలుపై జీఎస్‌టీని 5శాతంగా కొనసాగించ డంతో పాటు మరిన్ని విభాగాల్లోనూ జీఎస్‌టీ తగ్గించాలని ఆయన కోరా రు. వచ్చే బడ్జెట్లో ఈవీ రంగాన్ని ప్రోత్సహిం చేందుకు మరిన్ని వెసులుబా ట్లు ప్రకటించాలని డెల్టా ఎలక్ట్రానిక్స్ ఎండీ నిరంజన్ నాయక్ కోరారు.



ఈవీ కంపోనెంట్స్‌పై డ్యూటీలను తగ్గించాలని ఆయన సూచించారు. మొత్తంగా విద్యుత్ వాహనాల ధరలు తగ్గేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈవీ వాహనాల పెరగేందుకు బ్యాటరీ స్వైపింగ్ ఎంతో కీలకమైనదని, దీన్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని రేస్ ఎనర్జీ సహ వ్యవస్థాపకు డు అరుణ్ శ్రేయాస్ కోరారు. ఫిక్స్‌డ్ బ్యాటరీలో విక్రయిస్తున్న విద్యుత్ వాహ నాలకు బ్యాటరీలపై 5శాతం జీఎస్‌టీ విధిస్తున్నారని, స్వైపబుల్ బ్యాటరీలతో విక్రయించే వాహనాలకు బ్యాటరీలపై 18 శాతం జీఎస్‌టీ విధిస్తున్నారని, దీన్ని తగ్గించాలని ఆయన కోరారు. మధ్యంతర బడ్జెట్‌లో ఈ మేరకు ఆర్థిక మంత్రి జీఎస్‌టీ రేటును సవరించాలని కోరారు. విద్యుత్ వాహనాల రంగానికి రుణాలను ప్రాధాన్యాత రంగం (పీఎస్ఎల్) గా గుర్తించాలని బిలైవ్ వ్యవస్థాపకుడు, సీఈఓ సమర్థ్ ఖోల్కర్ కోరారు.



# ఆకతాయి బ్యూటీ ఏం చేసిందంటే?

టాకీస్ : ఆకతాయి సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైన హీరోయిన్.. రుక్సార్ ధిల్లాన్ . కన్నడ స్టార్ యష్ నటించిన 'రన్ ఆంటోని' సినిమాలో ఈ బ్యూటీ హీరోయిన్ గా నటించింది. టాలీవుడ్ లో కృష్ణార్జున యుద్ధం, ఏబీసీడీ మూవీల్లోనూ నటించింది. అయితే ఇవేవీ రుక్సార్‌కు అంతగా గుర్తింపు తీసుకురాలేకపోయాయి. ఇటీవలే విడుదలైన 'నా సామి రంగ' సినిమా మాత్రం రుక్సార్ కి మంచి విజయాన్ని అందించింది. నాగార్జున, అల్లరి నరేష్ లాంటి స్టార్లు నటించిన ఈ చిత్రంలో రాజ్ తరుణ్ సరసన ఈ భామ నటించింది. తనదైన అందం అభినయంతో రుక్సార్ మెప్పించింది. ప్రస్తుతం టాలీవుడ్ లో పలు సినిమాల్లో నటించేందుకు ఈ బ్యూటీకి ఆఫర్లు వస్తున్నాయని సమాచారం. కాగా సోషల్ మీడియాలో వరుస ఫోటోషూట్లతో రుక్సార్ అదరగొడుతోంది. చీరకట్టులో దిగిన కొన్ని ఫోటోలను ఆమె షేర్ చేసింది. చీరకట్టులో రుక్సార్ ఎంతో అందంగా ఉందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. చాంద్ సిఫారిస్ వైబ్స్ పేరుతో షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ గా మారాయి.



# ఆ హీరోయిన్ అప్పుడే కోటి రాగం తీస్తుందా..?

హీరోల కెరీర్ స్పాన్ ఉన్నట్టుగా హీరోయిన్స్ ది ఉండదు. అందుకు ఉదాహరణ ప్రతి వారాంతరం ఒక కొత్త సినిమాతో ఇంట్రడ్యూస్ అవుతున్న హీరోయిన్స్ లో ఎంత మంది కొనసాగుతున్నారు అన్నది అర్థం చేసుకోవాలి. అందుకే హీరోయిన్స్ అంతా కూడా దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకునేలా క్రేజ్ ఉన్నప్పుడే సాధ్యమైనంత వరకు లాక్కొచ్చేస్తారు. నిన్నటితరం భామలు ఏమో కానీ కొత్త భామలు మాత్రం ఇది ఒక మోటోగా పెట్టుకుని వచ్చారు. ఒక్క సినిమాతో క్రేజ్ వచ్చే ఏ హీరోయిన్ అయినా సరే డిమాండ్ ని బట్టి రెమ్యునరేషన్ అడిగేస్తుంది. లేటెస్ట్ గా కన్నడ భామ రుక్మిణి వసంత్ కూడా అదే పద్ధతి ఫాలో అవుతు ందని తెలుస్తుంది. కన్నడలో ఆల్రెడీ రెండు సినిమాలు చేసిన రుక్మిణి వసంత్ రీసెంట్ గా రక్షిత్ శెట్టితో సప్త సాగరాలు దాటి సినిమాతో మెప్పించింది. ఆ



సినిమా కేవలం కన్నడలోనే కాదు తెలుగులో కూడా ప్రేక్షకాదరణ దక్కించుకుంది. సినిమాలో ప్రియ పాత్రలో రుక్మిణి అభినయం తెలుగు ఆడియన్స్ ని మెప్పించింది. అంతేకాదు రుక్మిణి వసంత్ మీద టాలీవుడ్ మేకర్స్ కన్ను కూడా పడింది. కన్నడ భామలకు టాలీవుడ్ అంటే అదో లక్కీ సెంటిమెంట్ అన్నట్టే. కన్నడ నుంచి వచ్చిన చాలామంది భామలు తెలుగులో స్టార్ క్రేజ్ దక్కించుకున్నారు. వారి దారిలోనే రుక్మిణికి కూడా మంచి ఫాలోయింగ్ వచ్చేలా ఉంది. అయితే సప్త సాగరాలు దాటి తెలుగులో రిలీజ్ అవ్వడం ఆ సినిమాతో ఒకేసారి రెండు తెలుగు ఆఫర్లు రుక్మిణికి రావడం జరిగింది. ఈ ఆఫర్లతో రుక్మిణి డిమాండ్ పెరిగింది.అందుకే ఈమధ్య తన కోసం వచ్చిన నిర్మాతలకు కోటి దాకా రెమ్యునరేషన్ అడిగి షాక్ ఇచ్చిందట రుక్మిణి వసంత్. తెలుగులో సినిమాలకు ఇక్కడ పెట్టే బడ్జెట్ తో పోల్చితే కోటి మరీ ఎక్కువేం కాదు కానీ తెలుగులో రుక్మిణి సినిమా ఒక్కటి కూడా రిలీజ్ కాలేదు అయినా సరే డిమాండ్ ఉంది కాబట్టి అమ్మడు అంత అడుగుతుందని తెలుస్తుంది. అదే రుక్మిణికి తెలుగులో ఒక్క హిట్ పడితే అమ్మడిని అందుకోవడం కష్టమే అని చెప్పొచ్చు. తెలుగులో రుక్మిణి వసంత్ సినిమా అనగానే ఇక్కడ ఆడియన్స్ సూపర్ హ్యాపీగా ఫీల్ అవుతున్నారు. సప్త సాగరాలు దాటి సినిమా చూసిన తెలుగు ఆడియన్స్ కచ్చితంగా రుక్మిణికి తెలుగులో మంచి ఫ్యూచర్ ఉంటుందని భావిస్తున్నారు.

# విశ్వంభర ఓవర్సీస్ రేటు గట్టిగానే..

మెగాస్టార్ చిరంజీవి హీరోగా వశిష్ఠ మల్లిడి దర్శకత్వంలో మొదలైన మూవీ విశ్వంభర. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా లెవల్ లో ఈ చిత్రాన్ని యువీ క్రియేషన్స్ నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ అయ్యింది. మెగాస్టార్ సెకండ్ ఇన్నింగ్ లో డిఫరెంట్ కథాంశంతో చేస్తోన్న మూవీ కావడంతో అంచనాలు నెక్స్ట్ లెవల్ లో ఉన్నాయి. మైథాలజీ బేస్ చేసుకొనినడిచే సోషియో ఫాంటసీ కథతో వశిష్ఠ మల్లిడి ఈ మూవీ చేస్తున్నాడు. బింబిసార తర్వాత అంతకుమించి అనేలా విశ్వంభర మూవీని వశిష్ఠ మల్లిడి సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్కరించే ప్రయత్నం చేస్తూ ఉండటం విశేషం. ఇక ఈ సినిమాతో తన ఇమేజ్ కూడా మారుతుందని మెగాస్టార్ చిరంజీవిబలంగా నమ్ముతున్నారు. ఇదిలా ఉంటే మూవీ ప్రారంభం అయ్యి ఇంకా సగం కూడా కంప్లీట్ కాకుండానే ఓవర్సీస్ రైట్స్ అమ్ముడైపోయాయి. ఇది మెగాస్టార్ చిరంజీవి ఇమేజ్ కి అద్దం పడుతుందది. ఈ చిత్రం ఓవర్సీస్ రైట్స్ ని సరిగమ వారు 16 కోట్లకి కొనుగోలు చేశారు. చిరంజీవి కెరియర్ లోనే హైయెస్ట్ ఓవర్సీస్ రైట్స్ ఇవే కావడం విశేషం. లార్జ్ స్కేల్ మీద సినిమా తెరకెక్కుతూ ఉండటంతో పాటు మెగాస్టార్ ఇమేజ్, ఛరిష్మా కారణంగా ఈ స్థాయిలో రైట్స్ అమ్ముడైపోయినట్లు తేలుస్తోంది. ఇక ఈ మూవీ నైజాం హక్కుల కోసం దిల్ రాజు, మైత్రీ మూవీ మేకర్స్ మధ్యలో పోటీ ఉంది. వచ్చే ఏడాది సంక్రాంతికి విశ్వంభర చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చే ఆలోచనలో యూవీ టీం ఉంది. అయితే అదే సమయంలో దిల్ రాజు నిర్మిస్తోన్న శతమానం భవతి నెక్స్ట్ పేజీ మూవీని కూడా రిలీజ్ చేయనున్నట్లు ఎనౌన్స్ చేశారు. క్యాస్టింగ్ అండ్ క్రూ ఎవరనేది ఇంకా కన్ఫర్మ్ కాలేదు. అది రిలీజ్ అయితే నైజాం హక్కులు దిల్ రాజు తీసుకోకపోవచ్చు. తాజాగా మెగాస్టార్ చిరంజీవికి కేంద్ర ప్రభుత్వం పద్మవిభూషణ్ ప్రకటించింది. చిత్ర ప్రముఖులు అందరూ మెగాస్టార్ ని ప్రత్యేకంగా కలిసి విషెస్ చేస్తున్నారు. ఇలాంటి సంతోషకర సమయంలో విశ్వంభర రైట్స్ కూడా రికార్డ్ ధరకి అమ్ముడుకావడం నిజంగా విశేషమని చెప్పాలి.


## స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS | SNEHA CLUB | PAY BACK TO SOCIETY | SNEHA GROUP OF ORGANISATIONS 23 YEARS CELEBRATIONS

(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

**BENEFITS**

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- *షరతులు వర్తిస్తాయి |

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 | చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 | పొన్నూరు : 9618444604

ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com




# హను-మాన్ విజయం ప్రేక్షకులందరిది

## గ్రాటిట్యూడ్ మీట్‌లో చిత్ర యూనిట్

డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ 'హను-మాన్'. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా చాలా గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అద్భుతంగా అలరించింది.

గ్రాటిట్యూడ్ మీట్‌లో డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ముందుగా నన్ను ప్రోత్సహించిన అమ్మానాన్నలకు కృతజ్ఞతలు. నిరంజన్ గారు లాంటి నిర్మాత దొరకడం మా అదృష్టం. నేను తేజ చాలా కాలంగా ప్రయాణిస్తున్నాం. తేజ చాలా మంచి యాక్టర్. మాస్ మహారాజా రవితేజ గారు హనుమాన్‌లో భాగం అవ్వడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

హీరో తేజ సజ్జా మాట్లాడుతూ.. ముందుగా మా మెగాస్టార్ 'పద్మ విభూషణ్' చిరంజీవిగారికి అభినందనలు. హీరోయిన్ అమృత అయ్యర్ మాట్లాడుతూ.. హనుమాన్ లో భాగం కావడం చాలా గర్వంగా ఎమోషనల్‌గా వుంది. వరలక్ష్మీ శరత్ కుమార్ మాట్లాడుతూ.. హనుమాన్‌లో ఎలా అయితే హనుమాన్, మాన్ వున్నారో ఇక్కడ తేజ, ప్రశాంత్ వున్నారు. ఇంత విజయాన్ని అందుకున్న వారికి ముందుకు అభినందనలు తెలిపారు. నిర్మాత నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ...అద్భుతమైన విజయాన్ని అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. తెలిపారు.

నిర్మాత చైతన్య మాట్లాడుతూ.. ఆ దేవుడు మాకిచ్చిన అనుగ్రహం ప్రశాంత్ ఈ చిత్రాన్ని మా వద్దకు తీసుకురావడం. ప్రేక్షకుల నుంచి వస్తున్న ఆదరణ చూస్తుంటే ఆనందంతో కన్నీళ్లు వస్తున్నాయి.

దేవుడికి, ప్రేక్షకులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు. అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు" తెలిపారు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.